News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :190 | ఖమ్మం | మంగళవారం, ఆగస్టు 27, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# 'దస్త్రాల దహనం తీగ లాగితే..'
# మద్యం డొంక కదులుతోంది

- మదనపల్లె ఘటనలో.. పెద్దిరెడ్డి అనుచరుల నివాసాల్లో జరిపిన సోదాల్లో సీఐడీకి కీలక ఆధారాలు లభ్యం
- మిథున్‌రెడ్డి కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం జరిగిందని ఇప్పటికే ఫిర్యాదులు
- జే ట్యాక్సును 'ముఖ్యనేత'కు చేరవేయటంలో ప్రధాన పాత్రధారన్న విమర్శలు
- తాజాగా లభ్యమైన సమాచారంతో మరింత లోతుగా కూపీ లాగుతున్న సీఐడీ



మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో దస్త్రాల దహనం తీగ లాగుతుంటే మద్యం కుంభకోణం డొంక కూడా కదులుతోంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సీఐడీ బృందాలు... మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడైన వి.మాధవరెడ్డి, పీఏ శశికాంత్ నివాసాల్లో తనిఖీలు నిర్వహించాయి. వివాదాస్పద భూముల లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలతో పాటు ఐపాడ్, పెన్‌డ్రైవ్‌లు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, వివిధ బ్యాంకుల చెక్కులు, సేల్‌డీడ్‌లు, నగదు లావాదేవీల వివరాలున్న కాగితాలు, కొన్ని రహస్య పత్రాలు స్వాధీనం చేసుకున్నాయి. వాటిని విశ్లేషిస్తుంటే జగన్ హయాంలో జరిగిన మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు ముఖ్యమైన లావాదేవీల వివరాలు వెలుగుచూసినట్లు సమాచారం. కొన్ని కీలక ఆధారాలూ లభ్యమైనట్లు తెలిసింది. వైకాపా ప్రభుత్వంలోనూ, ఆ పార్టీలోనూ ముఖ్య నేతగా చలామణీ అయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు, వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి.. కనుసన్నల్లో గత అయిదేళ్లలో మద్యం కుంభకోణం జరిగిందన్న ఫిర్యాదులున్నాయి. తాజాగా పెద్దిరెడ్డి అనుచరులు, సన్నిహితుల ఇళ్లల్లో నిర్వహించిన తనిఖీల్లో మద్యం కుంభకోణం లావాదేవీలు బయటపడిన నేపథ్యంలో వాటిపై సీఐడీ మరింత లోతుగా కూపీ లాగుతోంది.

**కమీషన్ల సొమ్మును చేరవేయడంలో ప్రధాన పాత్ర!**

మద్యం సరఫరా కంపెనీలతో సంప్రదింపులు జరపటం, తాము అడిగినంత కమీషన్ చెల్లించేందుకు అంగీకరించిన వారికే సరఫరా ఆర్డర్లు ఇచ్చేలా చూడటం, వారి నుంచి వసూలు చేసిన 'జే ట్యాక్స్"ను 'బిగ్‌బాస్'కు చేర్చటంలో మిథున్‌రెడ్డి ప్రధాన పాత్ర పోషించారన్న ఫిర్యాదులున్నాయి. వైకాపా హయాంలో ఐటీ సలహాదారుగా పనిచేసిన కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని తెర ముందు పెట్టుకుని మొత్తం అక్రమ దందా నడిపించారన్న విమర్శలున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజున.. ఈ కుంబకోణంలో పాత్రధారులైన అధికారులం దరితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఆధారా లన్నీ ధ్వంసం చేయాలని, దాని ఆనవాళ్లే లేకుండా చేయాలని ఆదేశించినట్లు సమాచారం.

**మద్యం తయారు చేసేది.. కొనుగోలు చేయించేదీ మిథున్‌రెడ్డే!**

వైకాపా అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అతి పెద్ద డిస్టిలరీల్లో ఒకటైన నంద్యాలలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్, కృష్ణా జిల్లాలోని సెంటినీ

వివరాలు 2లో..

# పేరుకే కమిటీలు..
# యథేచ్ఛగా ఆక్రమణలు




- నామమాత్రంగానే పర్యవేక్షణ
- ఆక్రమణదారులకు అధికారులు, నేతల అండదండలు
- హెచ్‌ఎండీఏ పరిధిలోనే ఆక్రమణలపై 928 ఫిర్యాదులు వచ్చినా చర్యలు కరవు
- చెరువులు, లేక్‌లను సర్వే, నోటిఫై చేయడంలోనూ జాప్యం
- హైడ్రా చర్యలతో ఆ అధికారుల్లో హైరానా

ఒకవైపు చెరువులు, లేక్‌ల సంరక్షణకు సమావేశాలు.. ఇంకోవైపు ఆక్రమణలు జరిగాయంటూ స్వయంగా అధికారుల ఫిర్యాదులు.. అయినా కొరవడిన చర్యలు.. రాష్ట్రంలో కొన్నేళ్లుగా నాలాల ఆక్రమణలు, చెరువుల్లో విల్లాల నిర్మాణాలు యథేచ్ఛగా సాగిన తీరిది. కాపలా కాయాల్సిన అధికారులే కుమ్మక్కవడమో, చూసీచూడనట్లు వ్యవహరించడమో, చట్టాలను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ అండదండలున్న రాజకీయ నాయకుల ప్రత్యక్ష, పరోక్ష ప్రభావమో.. నీటివనరుల ఆక్రమణలకు కారణమయ్యాయి. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్‌ఎండీఏ) పరిధిలోనే ఆక్రమణలపై అధికారికంగా ఫిర్యాదు అంది.. పెట్టిన కేసులు వందో కాదు, రెండొందలో కాదు ఏకంగా 928 ఉన్నాయి. ఇందులో ఇప్పటికీ 600కు పైగా కేసులు నడుస్తున్నాయి. అత్యధికంగా హైదరాబాద్ లేక్స్ సర్కిల్‌లోనే 590కి పైగా కేసులు ఉండగా, తర్వాతి స్థానం హైదరాబాద్ ఇరిగేషన్ సర్కిల్‌ది. ఇక్కడే కాదు.. చేవెళ్ల, సంగారెడ్డి.. ఇలా అన్ని సర్కిళ్ల పరిధిలోనూ విచ్చలవిడిగా ఆక్రమణలు జరిగినట్లు అధికారవర్గాలే పేర్కొంటున్నాయి.

**ఆక్రమణలతో మహానగరం అల్లకల్లోలం**

ఆక్రమణదారులతో.. అందులోనూ పెద్ద పెద్ద ఆక్రమణదారులతో చెరువులు, లేక్‌లు కుంచించుకుపోవడమో, కనుమరుగు కావడమో జరుగుతుండగా.. నాలాలపై ఆక్రమణలతో నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోతున్నాయి. అటు నీటివనరుల నిల్వ సామర్థ్యం తగ్గిపోయి, ఇటు ప్రవాహమార్గాలు దెబ్బతిని కొద్ది వర్షానికే మహానగరమంతా అల్లకల్లోలంగా మారుతోంది. చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించి కట్టే భవనాలకు నిరభ్యంతర పత్రాలు జారీ చేయడంపై కోర్టులు మొట్టికాయలు వేసినా, జాతీయ హరిత ట్రైబ్యునల్ చర్యలు తీసుకోవాలన్నా పట్టీపట్టనట్లు ఉండటమే కాదు... ఆక్రమణదారులకు అధికారులు సహకరించిన సందర్భాలే ఎక్కువ. ఆక్రమణలపై చర్యలకు హైడ్రా శ్రీకారం చుట్టడంతో వాటికి సహకరించిన సంబంధిత శాఖల్లోని అధికారుల్లోనూ కలవరం మొదలైంది. మరోపక్క ఆక్రమణలకు సంబంధించిన వివరాలన్నీ ఆయా శాఖలు సిద్ధం చేసుకుంటున్నాయి.

వివరాలు 2లో..

# ఖర్చులన్నీ కట్టాల్సిందే

## అక్రమ నిర్మాణదారులకు హైడ్రా షాక్



రాజధానిలో చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఏర్పడిన హైడ్రా సరికొత్త ఎత్తుగడతో ముందుకు వెళ్తోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలోని అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వానికి కలిగిన నష్టాన్ని నిర్మాణదారుల నుంచే వసూలు చేయాలనుకుంటోంది. నిర్మాణ వ్యర్థాల తరలింపులో సవాలు.. హైడ్రా అధికారులు

వివరాలు 2లో..




# డెంగీ ఘంటికలు

## గత రెండు నెలల్లో 4,294 కేసులు నమోదు

## ప్రతి 200 నమూనాల్లో 13 మందికి నిర్ధారణ

## జ్వరం వస్తే అనుమానించాల్సిందే: వైద్యులు

రాష్ట్రంలో డెంగీ విజృంభిస్తోంది. కొన్నిరోజులుగా ఈ కేసులు భారీగా పెరుగుతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం ఈ ఏడాదిలో ఇప్పటివరకు 5,372 మంది దీని బారిన పడ్డారు. జూన్ నెలాఖరు వరకు 1,078 మందికి నిర్ధారణవగా, గత రెండు నెలలుగా 4,294 నమోదయ్యాయి. డెంగీ నిర్ధారణకు జరుపుతున్న పరీక్షల్లో 6.5 శాతం పాజిటివిటీ ఉంటోంది. ప్రతి 200 నమూనాల్లో 13 మందికి డెంగీ నిర్ధారణ అవుతోంది. అత్యధికంగా హైదరాబాద్‌లో నమోదు కాగా తర్వాతి స్థానాల్లో సూర్యాపేట, మేడ్చల్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, వరంగల్ జిల్లాలు ఉన్నాయి. సెప్టెంబరు నెలాఖరు వరకు డెంగీ కేసులు పెరిగే అవకాశం ఉందని వైద్యఆరోగ్యశాఖ అంచనా వేస్తోంది. గత ఏడాది 8,016 డెంగీ కేసులు నమోదు కాగా ఒకరు మృతి చెందినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.

వివరాలు 2లో..

# త్వరలో ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందన్న అచ్చెన్న
- గత ప్రభుత్వం రూ.13 లక్షల కోట్ల అప్పులు చేసిందని వెల్లడి
- ప్రస్తుతం ఆదాయం కనిపించే పరిస్థితి లేదని వివరణ

వివరాలు 2లో..




# శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం మనదే



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ శ్రీకృష్ణ భగవానుడు మీ కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని

వివరాలు 2లో..

# సెప్టెంబరు చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తాం

- తిరుపతిలో టీడీఆర్ బాండ్ల అక్రమాలు
- స్పందించిన మంత్రి నారాయణ
- టీడీఆర్ బాండ్ల అక్రమాలపై కమిటీ వేశామని వెల్లడి
- కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు ఉంటాయని వివరణ



తిరుపతి మాస్టర్ ప్లాన్ లో భాగంగా 14 రోడ్లు నిర్మించేందుకు రూ.2,500 కోట్ల మేర మున్సిపల్ అధికారులు టీడీఆర్ బాండ్లు జారీ చేయగా, అందులో వైసీపీ నేతలు భారీగా అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడం తెలిసిందే. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ టీడీపీ

వివరాలు 2లో..

# 'హైడ్రా' పని భేష్...
# రేవంత్ రెడ్డి వెనక్కి తగ్గొద్దు

- హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ
- కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై ప్రశంసలు
- సీఎం రేవంత్ రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారన్న నారాయణ



వివరాలు 2లో..

# త్వరలో మరో 35 వేల పోస్టులు భర్తీ చేస్తాం

- 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు అత్యధికంగా పతకాలు వచ్చేలా కృషి చేస్తాం: రేవంత్ రెడ్డి
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- 3 నెలల్లోనే 30 వేల మందికి నియామక పత్రాలు ఇచ్చామన్న ముఖ్యమంత్రి



వివరాలు 2లో..

# త్వరలో మరో 35 వేల పోస్టులు భర్తీ చేస్తాం

2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు అత్యధికంగా పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో మంచి క్రీడాకారులను తయారు చేస్తామన్నారు. యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులై... మెయిన్స్ కోసం సన్నద్ధమవుతున్న తెలంగాణ అభ్యర్థులకు 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పేరిట రూ.1 లక్ష ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను రేవంత్ రెడ్డి నేడు పంపిణీ చేశారు. మెయిన్స్‌లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా రూ.1 లక్ష ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సివిల్స్ ఉత్తీర్ణులై తెలంగాణ ప్రతిష్ఠను పెంచాలన్నారు. తెలంగాణ నుంచి అత్యధికంగా సివిల్ సర్వెం ట్లు

రావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల కాలంలో నే 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని, మరో 35 వేల పోస్టులను త్వరలో భర్తీ చేస్తామన్నారు. చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలామంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నట్లు పేర్కొన్నా రు. నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్క రించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రతి విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తామన్నారు. 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామన్నారు.

# పేరుకే కమిటీలు.. యథేచ్ఛగా ఆక్రమణలు

- మొదటి పేజీ తరువాయి

ఎట్టకేలకు ఆక్రమణలపై ప్రభుత్వం కన్నెర్ర చేయడమే కాదు.. ప్రముఖులు ఆక్రమించుకొన్నవాటిలో కొన్నింటిని నేలమట్టం చేయడంతో ఈ అంశం ప్రజల్లో విస్తృతంగా చర్చనీయాంశంగా మారింది.

**సంగారెడ్డి జిల్లాలో 90కి పైగా నీటివనరుల ఆక్రమణ**

నీటిపారుదల శాఖ హైదరాబాద్ చీఫ్ ఇంజినీర్ పరిధిలో ఉండే ఆక్రమణలకు సంబంధించిన కేసులే కాదు, సంగారెడ్డి జిల్లాలో 90కి పైగా చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురైనట్లు కేసులు నమోదయ్యాయి. ఇందులోనూ పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్, జిన్నారం, పటాన్‌చెరు, ఆర్.సి.పురం మండలాల్లో 69 చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురైనట్లు నీటిపారుదల శాఖ అధికారికంగానే నిర్ధారించింది. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో మట్టితో పూడ్చి రోడ్లు వేయడం, ప్రహరీలు నిర్మించడం లాంటివి వెలుగులోకి వచ్చిన తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని పరిస్థితి. అనేకచోట్ల పోలీసులు ఫిర్యాదులు తీసుకోవడానికీ నిరాకరించినట్లు నీటిపారుదల శాఖకు చెందిన ఓ ఇంజినీర్ తెలిపారు. ఆక్రమణలను తొలగించాల్సిన రెవెన్యూ యంత్రాంగం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కొన్నిచోట్ల చెరువుల్లో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించినా చూసీచూడనట్లుగా మిన్నకుండి.. అంతా పూర్తయ్యాక అధికారుల హడావుడి మొదలవుతుంది. నీటివనరుల ఆక్రమణ కొందరు నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు అధికారులతో పాటు కొందరు రాజకీయ నాయకుల భారీ అక్రమార్జనకు వనరులుగా మారాయి.

**ప్రత్యేక కమిటీ ఉన్నా..**

హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని కుంటలు, నీటివనరుల పరిరక్షణకు పురపాలక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఉన్నా.. ఇందులో అన్ని శాఖల అధికారులు, జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉన్నా.. సమావేశాలకు, చర్చలకే ఎక్కువగా పరిమితమైంది. ఒకవైపు కమిటీ సమావేశాలు ఆక్రమణల గురించి చర్చిస్తుండగానే, ఇంకోవైపు ఆక్రమణలు యథేచ్ఛగా జరిగిపోయినట్లు వచ్చిన ఫిర్యాదులే తేటతెల్లం చేస్తున్నాయి. 2010 ఏప్రిల్‌లో లేక్‌ల పరిరక్షణకు అప్పటి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. హెచ్‌ఎండీఏ కమిషనర్ ఛైర్మన్‌గా, నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు అధికారులు, హెచ్‌ఎండీఏ పరిధిలోని కలెక్టర్లు సభ్యులుగా ఉన్నారు. అదే నెలలో జరిగిన సమావేశంలో 21 లేక్‌ల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఉస్మాన్‌సాగర్, హిమయత్‌సాగర్, హుస్సేన్‌సాగర్‌లను గ్రీన్ బెల్ట్‌గా అభివృద్ధి చేయడం, మరో 11 చెరువుల్లో ఆక్రమణలను తొలగించి సరిహద్దులు ఏర్పాటు చేయడం, మిగిలిన చెరువుల్లో మురుగునీరు రాకుండా మళ్లించడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. 2013 ఏప్రిల్ 29న ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న సర్వే నంబర్లను నోటిఫై చేయాలని సూచించింది. దీంతోపాటు రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ(1) ప్రకారం రిజిస్ట్రేషన్లు నిషేధించామని, దీని ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయితే ఈ రెండూ జరగలేదని.. క్షేత్రస్థాయిలో ఆక్రమణలు, నిర్మాణాలు, అమ్మకాలను బట్టి స్పష్టమవుతోంది. నీటివనరులను ఆక్రమించి వేసే లేఅవుట్లకు అనుమతి ఇవ్వకూడదని టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌కు లేక్స్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్ ఆదేశాలు జారీ చేసినా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. నీటివనరులన్నీ మ్యాపింగ్ చేసి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను గుర్తించి నోటిఫై చేయడానికి గత కొన్నేళ్లుగా కసరత్తు జరుగుతున్నా ఇప్పటివరకు కొలిక్కిరాలేదు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆర్వీ కన్సల్టెన్సీ సంస్థకు బాధ్యతలు అప్పగించారు. ఎఫ్‌టీఎల్‌ను గుర్తించడంలో నీటిపారుదల, రెవెన్యూ శాఖల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదని కొద్దిరోజులు పక్కనపెట్టారు. కుంటలు, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలు.. ప్రత్యేకించి రంగారెడ్డి జిల్లాలోని ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ పరిధిలో ఆక్రమణల గురించి లేక్స్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాల్లో చర్చించడం తప్ప చర్యలు మాత్రం లేవనే అభిప్రాయం ఉంది.

**హెచ్‌ఎండీఏ పరిధిలో 617 లేక్‌ల నోటిఫికేషన్ పెండింగ్‌లోనే..**

2018 నవంబరులో జరిగిన కమిటీ సమావేశంలో 3132 లేక్‌లకు గాను కేవలం 165 లేక్‌లను మాత్రమే తుది నోటిఫై చేసినట్లు గుర్తించారు. 2019 జనవరి 31 నాటికి అన్ని లేక్‌ల తుది నోటిఫికేషన్ జరగాలని నిర్ణయించినా జరగలేదు. 2021 ఏప్రిల్‌లో హెచ్‌ఎండీఏ పరిధిలోని జిల్లాల అదనపు కలెక్టర్లకు(స్థానిక సంస్థలు) ఈ బాధ్యత అప్పగించారు. తర్వాత పురపాలక శాఖ కార్యదర్శికి ప్రత్యేకంగా ఈ బాధ్యత అప్పగించినా ఫలితం లేకపోయింది. రంగారెడ్డి జిల్లాలో 618కి గాను 78 లేక్‌లను తుది నోటిఫై చేశారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 824 లేక్‌లకు గాను 429 లేక్‌లను ప్రాథమికంగా, 93 లేక్‌లను తుది నోటిఫై చేశారు. మెదక్‌లో 516 లేక్‌లను సర్వే చేయగా.. 122 లేక్‌లను ప్రాథమికంగా, నాలుగింటిని తుది నోటిఫై చేశారు. సంగారెడ్డిలో 457 లేక్‌లను సర్వే చేయగా.. 265 ప్రిలిమినరీ, 29 తుది నోటిఫైకి నోచుకున్నాయి. సిద్దిపేట జిల్లాలో 200కు గాను 160 లేక్‌లను ప్రిలిమినరీ నోటిఫై చేయగా.. ఒక్కటి కూడా తుది నోటిఫైకి నోచుకోలేదు. యాదాద్రి జిల్లాలోనూ ఇదే పరిస్థితి. అక్కడ 225 లేక్‌లను సర్వే చేసి.. 219 లేక్‌లకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చినా.. తుది నోటిఫికేషన్ మాత్రం ఇవ్వలేదు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఇప్పటికీ 617 లేక్‌ల ప్రిలిమినరీ నోటిఫికేషన్ పెండింగ్‌లో ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# డెంగీ ఘంటికలు

- మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది భారీగా కేసులు నమోదైనా డెంగీ మరణాలు లేవని వైద్యఆరోగ్యశాఖ పేర్కొంటోంది.

రాష్ట్రంలో గన్యా కేసులూ పెరుగుతున్నాయి. గన్యా ఉందన్న అనుమానంతో 2,673 నమూనాలను పరీక్షించగా 152 కేసులు వెలుగు చూశాయి. దీనికి సంబంధించి 5% పాజిటివిటీ ఉంటోంది. ఈ కేసులు అత్యధికంగా హైదరాబాద్, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బయటపడుతున్నాయి. గత ఏడాది అధికారికంగా 43 గన్యా కేసులు నమోదయ్యాయి.

**నిలోఫర్‌లో ఒకే పడకపై చికిత్స పొందుతున్న ముగ్గురు చిన్నారులు**

**ఆసుపత్రులు కిటకిట**

డెంగీ బాధిత చిన్నారులతో నిలోఫర్, గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. నిలోఫర్‌లో 12 యూనిట్లు ఉండగా.. ప్రతి యూనిట్‌లో 10 నుంచి 12 మంది చికిత్స పొందుతున్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన 15 మంది చిన్నారులను ఐసీయూలో ఉంచారు. ఒకే పడకపై ఇద్దరు, ముగ్గురికి చికిత్స అందిస్తున్నారు. గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆసుపత్రుల్లోనూ అదే స్థాయిలో రోగులు జ్వరాలతో వస్తున్నారు. బాధితుల్లో ఏడాదిన్నర నుంచి 12 ఏళ్ల వయసు పిల్లలు ఉంటున్నారు.

**జ్వరం వస్తే డెంగీగా అనుమానించాలి**

పిల్లలకు ఈ కాలంలో జ్వరం వస్తే తొలుత డెంగీగానే అనుమానించి పరీక్షలు చేయించాలని వైద్యులు సూచిస్తున్నారు. లేదంటే నాలుగైదు రోజుల్లోనే పరిస్థితి విషమించే ప్రమాదముందన్నారు. డెంగీకి కారణమయ్యే టైగర్ దోమ మంచి నీటిలో పెరిగి.. ఎక్కువగా పగటిపూట మాత్రమే కుడుతుంది. ఈ క్రమంలో బడులకు, ఆడుకోవడానికి బయటకు వెళ్తున్న చిన్నారులు దోమకాటు బారిన పడుతున్నారు. దోమల నివారణకు పాఠశాలల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ఆఖరి నిమిషం వరకు ఆగొద్దు..**

పిల్లల్లో డెంగీతోపాటు మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాలు పెరుగుతున్నాయి. ఆఖరి నిమిషంలో వైద్యులను సంప్రదించడంతో కొన్నిసార్లు పరిస్థితి విషమంగా మారుతోంది. పెద్దల్లోనూ ఇదే పరిస్థితి ఉంటోంది.

పిల్లలు/పెద్దలకు జ్వరం వస్తే పారాసిటమాల్ తప్ప వైద్యుల సూచన లేకుండా ఎలాంటి మందులు వేసుకోకూడదు. 24-48 గంటల్లో జ్వరం తగ్గనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలి.

వర్షం కారణంగా తాగునీరు, ఆహారం కలుషితమవుతుంది. వీటివల్ల డయేరియా, టైఫాయిడ్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. బాగా కాచి చల్లార్చిన నీళ్లతోపాటు వేడి వేడిగా ఆహారం తీసుకోవాలి. ఈ సీజన్‌లో పిల్లలను బయటి ఆహారానికి దూరంగా ఉంచాలి.

పిల్లలతోపాటు పెద్దల్లో 101 డిగ్రీల కంటే ఎక్కువ జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, చలితో కూడిన జ్వరం, వాంతులు, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్ర నీరసం, అలసట, రక్తంలో ఆక్సిజన్ తగ్గడం, బీపీ తగ్గిపోవడం, శరీర భాగాల నుంచి రక్తస్రావం కావడం లాంటి లక్షణాలు గుర్తిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలి.

# ఆరు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు

తెలంగాణలో రానున్న ఆరు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 29 నాటికి తూర్పు మధ్య, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆగస్టు 26, 27 తేదీల్లో ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం ఉంది తెలిపింది. 27వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. మగంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశముందని వెల్లడించింది.

28వ తేదీ నుంచి 29వ తేదీ మధ్య ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

29 నుంచి 30వ తేదీ మధ్య ఆదిలాబాద్ కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

30 నుంచి 31వ తేదీ మధ్య ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలి వీచే అవకాశముందని తెలిపింది.

ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.

31వ తేదీ నుంచి సెప్టెంబర్ 1వ తేదీ మధ్య రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఉత్తర తెలంగాణలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది.

## 'హైడ్రా' పని భేష్... రేవంత్ రెడ్డి వెనక్కి తగ్గొద్దు

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తాజాగా హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా చేస్తున్న పని భేష్ అని కొనియాడారు. "నగరంలో చెరువులు, నాలాలు కబ్జా చేయడం వల్ల వర్షపు నీరు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి! అరగంట వర్షం పడితే ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయి నగరం ముంపునకు గురవుతోంది. ఆ సమయంలో ప్రజల అవస్తలు వర్ణనాతీతం. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తీసుకొచ్చి మంచి పని చేసింది.

అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారు. ఆయన ఎట్టిపరిస్థితుల్లో పులి మీద నుంచి దిగకూడదు. దిగితే మింగేసే ముప్పు పొంచి ఉంది. ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులు కబ్జా చేసి కార్యాలయాలు నడుపుతున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు రాష్ట్ర సర్కార్ అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. ఇక హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూడా కూల్చివేస్తున్నారు. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపించాలి" అని చెప్పుకొచ్చారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకత్వంలోని కేంద్రంపైనా తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపేయేతర రాష్ట్రాలపై కేంద్రం సవతి తల్లి ప్రేమను చూపిస్తోందని దుయ్యబట్టారు. అదానీకి సెబీ సలాం కొడుతుందని, ఈ వ్యవహారంపై జేపీసీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## త్వరలో ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేస్తోందని అచ్చెన్నాయుడు చెప్పారు. త్వరలోనే ఏపీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు వైసీపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత ప్రభుత్వం రూ.13 లక్షల కోట్ల అప్పు చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం ఆదాయం కనిపించే పరిస్థితి లేదని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావించారు. అయినప్పటికీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

## శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం మనదే

- మొదటి పేజీ తరువాయి

మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తు చేసుకుని ముందుకు సాగడమేనని పేర్కొన్నారు. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చని చంద్రబాబు వివరించారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా కటాక్షాలు రాష్ట్రంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని ట్వీట్ చేశారు.

## సెప్టెంబరు చివరి నాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తాం

- మొదటి పేజీ తరువాయి

బాండ్ల జారీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. దీనిపై ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పందించారు.

తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విచారణకు కమిటీ వేశామని వెల్లడించారు. సెప్టెంబరు చివరినాటికి టీడీఆర్ బాండ్ల అక్రమాల నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. టీడీఆర్ బాండ్లలో వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయని, వైసీపీ పాలనలో అవినీతిని కొత్త పుంతలు తొక్కించారని మంత్రి నారాయణ విమర్శించారు. ఇక, పురపాలక శాఖలోని సమస్యలను 6 నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. సెప్టెంబరు 13న రాష్ట్రంలో మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని వెల్లడించారు.

## 'దస్త్రాల దహనం తీగ లాగితే..' మద్యం డొంక కదులుతోంది

- మొదటి పేజీ తరువాయి

బయోప్రొడక్ట్స్ డిస్టిలరీలను మిథున్‌రెడ్డి అనధికారికంగా తన గుప్పిట్లోకి తెచ్చుకున్నారన్న ఫిర్యాదులున్నాయి. ఈ రెండు చోట్ల పెద్ద ఎత్తున 'జే బ్రాండ్లు' తయారు చేయించి.. ఏపీఎస్‌బీసీఎల్‌తో కొనుగోలు చేయించారన్న విమర్శలున్నాయి. ఏపీఎస్‌బీసీఎల్ 2019 అక్టోబరు 2 నుంచి 2021 నవంబరు మధ్య కేవలం 25 నెలల వ్యవధిలో ఏకంగా రూ.1,863 కోట్ల విలువైన 1.16 కోట్ల కేసుల మద్యం సరఫరా ఆర్డర్లను ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ కంపెనీకి కట్టబెట్టింది. గత ఐదేళ్లలో ఈ కంపెనీకి ఇచ్చిన మద్యం సరఫరా ఆర్డర్ల విలువ రూ.6 వేల కోట్లపైనే ఉంటుందనేది అనధికారిక అంచనా. మద్యం తయారు చేసేది, దాన్ని ఏపీఎస్‌బీసీఎల్‌తో కొనుగోలు చేయించింది రెండూ మిథున్‌రెడ్డేనని ఫిర్యాదులున్నాయి. ఏపీఎస్‌బీసీఎల్ పూర్వ ఎండీ వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించిన సత్యప్రసాద్‌లను అడ్డం పెట్టుకుని ఈ దందా నడిపించారన్న ఆరోపణలున్నాయి. దీంతో సీఐడీ తమకు లభించిన ఆధారాలు, సమాచారాన్ని తమ వద్దనున్న ఫిర్యాదులతో సరిపోల్చుతూ దర్యాప్తు చేస్తోంది.

## ఖర్చులన్నీ కట్టాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే 18 చోట్ల 166 నిర్మాణాలను నేలమట్టం చేశారు. కట్టడాలు కూల్చడంతో నిర్మాణ వ్యర్థాలు భారీగా పోగుపడుతున్నాయి. వీటిని తరలించడానికి రూ.కోట్లలోనే ఖర్చయ్యే అవకాశం ఉంది. కూల్చిన చెరువుల దగ్గర ఫెన్సింగ్ వేస్తేనే తిరిగి ఆక్రమణలు జరగవని స్థానికులు చెబుతున్నారు. కుంచించుకుపోయిన వాటిని పునరిద్ధరించాలంటే తవ్వకాలు జరిపి పూర్వ ఆకారాన్ని తీసుకురావాల్సి ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో హైడ్రా దగ్గర ఆ స్థాయిలో నిధుల్లేవు. ప్రస్తుతం కూల్చిన 166 నిర్మాణ వ్యర్థాలను తొలగించడానికి ఏర్పాట్లు చేసినట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ 'ఈనాడు'కు తెలిపారు. కూల్చివేతకు ఇచ్చిన కాంట్రాక్టులో శిథిలాల తొలగింపు ఒక భాగంగా చేశామని తెలిపారు. ఆర్ఆర్ చట్టం కింద ఈ మొత్తం వ్యయాన్ని నిర్మాణదారుల దగ్గరే వసూలు చేసేలే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. మాదాపూర్‌లోని ఎన్‌కన్వెన్షన్‌ను రెండు రోజుల కిందట కూల్చివేసిన విషయం తెలిసిందే. ఇక్కడ దాదాపు చిన్నా పెద్దా పది నిర్మాణాలు ఉన్నాయి. వీటిని కూల్చివేయడానికి భారీ యంత్రాలను వినియోగించారు. ఇప్పుడు ఇక్కడి నుంచి ఇనుప వస్తువులతో నిండి ఉన్న శిథిలాలను తొలగించడం కత్తి మీద సాములా మారింది.

## పి ఓ డబ్ల్యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 26,**ఈనెల 31 సెప్టెంబర్ 1, 2 తేదీలలో హైదరాబాదులో జరిగే ప్రగతి శీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర 7వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పాల్వంచ మండలం పట్టణంలో రెడ్డిగూడెం, కరకవాగు, పాల్వంచ బస్టాండ్ సెంటర్,నటరాజ్ సెంటర్ లలో రెండు రోజులుగా ప్రచారం, పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సోమ వినోద మాట్లాడుతూ పి ఓ డబ్ల్యూ ఏర్పడి 50 వసంతాలు దాటిందని 50 సంవత్సరాల లో మహిళల పై జరుగుతున్న దారుణాల పై అనేక ప్రజా ఘటనలపై విరోచిత పోరాటలు నిర్వహించి విజయాలు సాధించిందని ఆమె అన్నారు. నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళల ని చిన్నచూపు చూస్తూ కించపరిచే విధంగా చూస్తుందని ఆమె అన్నారు ఆదివాసీ మహిళలపై పట్టణాల్లో మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆమె అన్నారు. మహిళలకు ఎక్కడ రక్షణ లేకుండా పోతుందని రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలే పురుషాధిపత్యం చూపిస్తుందని ఆమె అన్నారు.అనేక ఉద్యోగాలలో కూడా మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని ఇవి అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలు దేనాని ఆమె గుర్తు చేశారు. కలకత్తాలో జరిగిన ఘటన అందుకు ఉదాహరణ అని ఆమె అన్నారు. మహిళ అంటే ఒక ఆట బొమ్మల ఒక వ్యాపార వస్తువుల చూస్తున్నారని వారు అన్నారు. మహిళలకు పటిష్టమైన చట్టాలు ఉన్నప్పటికీ అవి అమల్లోకి వచ్చేటప్పటికి ఉన్న వాళ్లకి చుట్టాలుగా మారుతున్నాయని అన్నారు. ఈ సమాజంలో మహిళల పై జరుగుతున్న వేధింపులకు నిరసనగా పి ఓ డబ్ల్యు అనేక ఉద్యమాలు చేసిందని అనేక మంది మహిళలకు భరోసాగా నిలిచిందని ఆమె అన్నారు. మహిళల కోసం వారి హక్కుల కోసం ప్రజా ఉద్యమా లు నిర్వహిస్తున్న ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఏడవ మహాసభలను హైదరాబాద్ నగరంలో ఈనెల 31 సెప్టెంబర్ 1,2 తేదీలలో జరగనున్నాయి. మహిళలు అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో రమ వెంకటమ్మ నాగమ్మ రంగమ్మ ఎల్లమ్మ గేశమ్మ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తను పరామర్శించిన దుగ్గెంపూడి కృష్ణారెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 26,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సోమవారం బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆసుపత్రి సందర్శించారు అనారోగ్యంతో బాధపడుతూ.. ఆసుపత్రి లో చేరిన కాంగ్రెస్ కార్యకర్త గంట మల్లికార్జున భార్య మరియు కూతురు తీవ్ర వైరల్ ఫీవర్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్నారని తెలుసుకొని పరామర్శించారు అనంతరం హాస్పటల్ సూపర్డెంట్ ని కలిసి హాస్పటల్ యొక్క పరిస్థితులు హాస్పిటల్లో బెడ్లు కొరత ఉన్నదని ఒక బెడ్ పై ఇద్దరు పేషెంట్లను ఉంచి చికిత్స చేయాల్సి వస్తుందని పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్నారు. ఈ యొక్క విషయం మన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అదనపు బెడ్లు కొరకు 30 పడకల ఆసుపత్రి ప్రపోజల్ లో ఉందని త్వరగా దాని పనులు మొదలుపెట్టే పూర్తి అయ్యేవిధంగా ఎమ్మెల్యేని కోరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోము.రాజేష్ రెడ్డి,శంకర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభాలు, స్ట్రీట్ లైట్ వైరు వేయాలని వినతి పత్రం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 26,**
భద్రాచలం పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ రాజా రావుకి మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు నేతృత్వంలో స్థానిక ప్రజలు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ, నాలుగవ వార్డు పరిధిలో కాలేజీ గ్రౌండ్ వెనుక రామచంద్ర కాలనీలో ఉన్న స్తంభాలకు స్ట్రీట్ లైట్ వైరు వేయాలని, అదేవిధంగా ఆర్ రాముడు ఇంటి ముందు రెండు కొత్త స్తంభాలు, గొల్ల బజార్ నుండి ముత్యాలమ్మ తల్లి గుడికి వెళ్లే సందులో రెండు కరెంటు స్తంభాలు వేయాలని కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇటీవల వర్షాలు వరదల సమయం లో విద్యుత్ అధికారులు ఎంతో సమర్థవంతంగా పనిచేసే పట్టణంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా కృషి చేశారని ఈ సందర్భంగా బండారు శరత్ బాబు విద్యుత్ అధికారులను అభినందించారు. ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ కొన్ని సాంకేతిక సమస్యల వల్ల అందరికీ అందటం లేదని విద్యుత్ అధికారులు దృష్టి పెట్టి అర్హులందరికీ ఉచిత విద్యుత్ అందేలాగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కే సమ్మయ్య, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, వై శ్రీనివాసరావు, రామకృష్ణ, కే శ్రీనివాసరావు, డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య .





**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 26:**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ,డిసిసి శంకర్ నాయక్ ,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న కృష్ణుని వద్ద ప్రత్యేక పూజలు చేసి,కృష్ణుని ఉయ్యాలాలుపి,ర్యాలీ,వేడుకల్లో పాల్గొన్నారు. మిర్యాలగూడకు వచ్చిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నేతలు క్యాంప్ కార్యాలయం వద్ద ఘనంగా స్వాగతం పలికి శాలువా తో సన్మానించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 26,**బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ సుమారు 14 లక్షల రూపాయలు చెక్కులు 50 మంది లబ్ధిదారుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం,పేదల ప్రభుత్వం అని పేదలకు అండగా ఉంటుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లు పేద వాళ్ళని ధనవంతు లు చేసే ఉద్దేశంతోనే ఈ యొక్క కార్యక్రమం చేపట్టారని ఉచిత కరెంటు విషయం కానీ 500 వందలకే గ్యాస్, రైతులకు రుణమాఫీ త్వరలో ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గంలో ఉన్న పేదలకు అత్యధికంగా అందే విధంగా చూస్తానని అలాగే మీ మండలంలో మీ గ్రామంలో ఉన్న ప్రతి సమస్య ఆయన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ కొన్ని రోజుల్లోనే సారపాక గ్రామంలో మూడున్నర కోట్లతో డ్రైనేజ్ సీసీ రోడ్లు నిర్మించామని అలాగే బూర్గంపాడు మొత్తం మీద రెండు కోట్ల పైనే వ్యయంతో సిసి రోడ్లు మంజూరు చేశానని బూర్గంపాడు మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన తెలిపారు. అనంతరం మొరంపల్లి బంజర్ లో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ రోగులతో మాట్లాడి వైద్యులకి తగు సూచనలు సూచించారు ఈ కార్యక్రమంలో బూర్గంపాడు కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరారెడ్డి,మండలం ఉపాధ్యక్షులు కనితి కృష్ణ,మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెల్లా వెంకట నారాయణ, కాంగ్రెస్ నాయకులు కాటం వెంకటేశ్వర రెడ్డి,భజన సతీష్, భజన ప్రసాదు, అంజనాపురం మురళి,గాంధీ, సాంబ,కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల సభ్యురాలు కామేశ్వరి దేవి, గుగులో దేవి, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గోనె రేణుక, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం కార్యదర్శి రహీం ఖాన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రంగారెడ్డి జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులుగా పసుల నరసింహ యాదవ్ నియామకం



**సి కే న్యూస్ : ఆగస్టు 26 :**కేశంపేట మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్ ను రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. నియమించిన సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ
ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గారు నాపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు పార్టీ బాగు కోసం భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి నా వంతు సహాయ శక్తుల ప్రయత్నిస్తానని తెలియజేశారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొక్క నరసింహ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు పాపయ్య గౌడు, సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబన్న మరియు రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## భద్రాచలం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26,** భద్రాచలం పరిధిలో పలుచోట్ల ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారులు ఉటికొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. కృష్ణుడు గోపికల వేషధారణలో చిన్నారులు పలు ప్రదర్శనలు నిర్వహించారు. ఇలా నిర్వహించుకోవడం ఎంతో ఆనందకరంగా అదేవిధంగా చిన్నారులకు కృష్ణాష్టమి పండుగ గొప్పగా పలుచోట్ల జరుపుకున్నారు.

## ఎటపాక మండల జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఎన్నిక.

**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 26,**
అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం జనసేన పార్టీ మండల కమిటీ సమావేశంలో జనసేన మండల అధ్యక్షుడు మారసు గంగాధర్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో జనసేన పార్టీ ఎటపాక మండలం యూత్ ప్రెసిడెంట్ గా కొమ్ము వెంకటేష్ ని నియమించారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు, జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ కృష్ణాష్టమి



**పలమనేరు,ఆగస్టు26, సి కె న్యూస్ :**
అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ
సంతుష్టః సతతం యోగీ యతాత్మా దృఢ నిశ్చయః
మయ్యర్పితమనోబుద్ధిర్యో మద్భక్తః స మే ప్రియః

ఏ ప్రాణిఎడల ద్వేష భావంలేనివాడు, అన్ని ప్రాణులయందు ప్రేమ కలవాడు, మమత మరియు అహంకారం లేనివాడు,సుఖము కలిగిన, దుఃఖము కలిగిన సమానంగా స్వీకరించేవాడు, క్షమాగుణం కలవాడు, సర్వకాల సర్వావస్తల యందు సంతుష్టుడైయుండువాడు, శరీరము, ఇంద్రియము, మనసును వశము నందు ఉంచుకున్నవాడు,
నా యందు దృఢనిశ్చయము కలిగిన వాడు, నాయందు మనోబుద్దులను అర్పణ చేసిన భక్తుడు నాకు ప్రియుడు.
ఇలా 18 అధ్యాయాలలో 700 శ్లోకాలకు పైగానే లోకానికి అందించిన జగద్గురువు శ్రీకృష్ణుడు

కృష్ణం వందే జగద్గురుం- కృష్ణుని జన్మదినం సందర్భంగా ఈరోజు పలమనేర్ బసవన్న గుడి వీధిలో ఔత్సాహిక ఉపాధ్యాయులు భగవద్గీతను ఉచితంగా బోధించి నిర్వహిస్తున్నారు భగవద్గీతపై పిల్లలకు భగవద్గీత పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, త్రైత సిద్ధాంత భగవద్గీత ఆచార్య ప్రబోధానంద సంస్థ వారి సహకారంతో సర్టిఫికెట్ తో పాటు మొదటి బహుమతి
మోక్షేశ్వర్ రెండవ బహుమతి కార్తీక్ మూడో బహుమతి రితన్య సాయి లు గెలుచుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో శంభు శివ ప్రకాష్, ద్రాక్షాయణి, పల్లవి, తేజస్వి, లోకేష్ మరియు పిల్లల తల్లిదండ్రులతోపాటు శ్రీకృష్ణ భక్తులు భగవద్గీత ప్రేమికులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**స్థానిక జవహర్ నగర్ లో గల కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించినరు.
ఈ తరుణంలో సండ్ర వెంకటవీరయ్య కి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉమ,వీరపనేని బాబీ,అంకంరాజు,అద్దంకి అనిల్ వల్లభనేని పవన్,రఘు,నడ్డి ఆనంద్ రావు, క్లబ్ వెంకటేశ్వరరావు,జొన్నలగడ్డ విజయ్ కుమార్, వెదుళ్ళ నాగు,పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వరరావు,తదితరులున్నారు.

# పాల్వంచ నూతన ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 26,**జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జెన్కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ ను ఆయన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తల రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర ఉందని తమ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందన్నారు. ఆ ట్యూబులు ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరులు ధైర్యంగా వార్తలు రాసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైయస్ హయాంలో హైదరాబాదులో 72 ఎకరాల భూమిలో 1050 మంది విలేకరులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వంలో కోర్టులో విలేకరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. తమ ప్రభుత్వం లో త్వరలోనే జవహర్ సొసైటీకి ఈ స్థలాల ను భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వా నిదేనన్నారు. అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాటలు చెప్పిందని తమ ప్రభుత్వం చేతల ద్వారా చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కే టి పి ఎస్ ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస బాబు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, ఏపీఆర్ఓ అస్గర్ హుస్సేన్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ప్రెస్ క్లబ్ నిర్మాణదాత నల్ల సురేష్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ సుభాని, గౌరవాధ్యక్షులు సంజీవ్ కుమార్, సలహాదారులు చంద్ర నరసింహారావు, కోశాధికారి రజాక్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, ఏ అబ్బురామ్, ఆర్ కృష్ణమూర్తి, జైనుల్లాబద్దీన్, జగదీ ష్, వాజిద్, వై శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, ఉదయ్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, దేవి ప్రసన్న, నాగా సీతారాములు, సిపిఎం, సిపిఐ పట్టణ మండల కార్యదర్శిలు దొడ్డ రవికుమార్, సాయిబాబు, వీసంశెట్టి పూర్ణ, మాస్ లైన్ నాయకులు నిమ్మల రాంబాబు, ఐ ఎన్ టీ యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ జలీల్, 15 35 జాతీయ అధ్యక్షులు ఎంఏ వజీర్, టిఆర్వికేఎస్ రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్, 327 రాష్ట్ర కార్యదర్శి ఎంఏ మజీద్, 1104 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, కోటేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర నా యకులు అంకిరెడ్డి నరసింహారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. నాయకులను పలువురు శాలువాలు పూలమాల తో సత్కరించారు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెమొంటోలు అందజేశారు..



# పటాన్చెరువులో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి బ్రహ్మోత్సవాలు.



**సికే న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం/** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లో పటాన్చెరు పట్టణంలో శ్రీమతి మెట్టు రమాదేవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది

ఉదయం 6 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యా హవచనము, అజస్ర దీపారాధన, మేదినినీ పూజ, అంకురార్పణ వాస్తు పూజ, అంకుల్ నేర్పణం బేరిపూజ, బజారుహన బలి ప్రధానం, ప్రసాద వితరణ కార్యక్రమాలలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ దంపతులు పాల్గొనడం జరిగింది.

అనంతరం నిర్వహించిన బాలబాలికల సాంస్కృతిక నృత్యాలు అందర్నీ అలరించాయి, సాంస్కృతిక నృత్యాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పిల్లలకు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.

# గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- ఎస్ఎఫ్ఐ కోదాడ నియోజక అధ్యక్షులు కత్తి నాగబాబు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 26** తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కత్తి నాగబాబు బి ఎస్ ఎఫ్ ఐ కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు అన్నారు మునగాల మండల కేంద్రంలో అయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న మెస్ చార్జీ లను 15 వందల రూపాయల నుండి నాలుగు వేల రూపాయలకు పెంచాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రియాబర్స్మెంట్, స్కాలర్షిప్పు లను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ ను నియమించాలని, సంక్షేమ హాస్టల్స్ గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రభుత్వ కాలేజీలలో సీట్ల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ హాస్టల్స్ గురుకు లాలు ఖాళీగా ఉన్న వార్డెన్స్, వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా మండల స్థాయిలో ఇంట ర్వ్యూ నిర్వహించి ఐదు లక్షల మంది లబ్దిదారులను ఎంపిక చేశారని కానీ ఏ ఒక్కరికి కూడా రుణమిచ్చిన పాపాన పోలేదని, అందువల్ల ఈ ప్రభుత్వమైనా నిరు ద్యోగ యువతకు భృతి చెల్లిస్తూ అర్హత కలిగిన వారికి బ్యాంకులతో సంబంధం లేకుండా రుణ సౌకర్యం కల్పించాలన్నారు.

## చిన్నగౌరయిపల్లి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా:ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా సీకే న్యూస్ ఆగస్టు 26:**చిన్న గౌరాయపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపిన. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరయిపల్లి గ్రామంలో సోమవారం రోజు వాటర్ ప్లాంట్ ను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్య వినతిపత్రం అందజేశారు.చిన్న గౌరాయపల్లి ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామా ప్రజలు తదితరులు,పాల్గొన్నారు.

# నిజాలను వెలికితీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం





**- పాల్వంచ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు**

**సికె న్యూస్ ప్రతినిధి,పాల్వంచ :** జర్నలిస్టులు నిజాలను వెలికి తీయడంలో కీలకపాత్ర పోషిస్తారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జెన్ కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ ను మంత్రి పొంగులేటి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వానికి వ్యతిరేకంగా వార్తల రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర ఉందని, తమ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందన్నారు. ఆ ట్యూబులు ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరులు ధైర్యంగా వార్తలు రాసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైయస్ హయాంలో హైదరాబాదులో 72 ఎకరాల భూమిలో 1050 మంది విలేకరులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వంలో కోర్టులో విలేకరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో త్వరలోనే జవహర్ సొసైటీకి ఈ స్థలాలను భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాటలు చెప్పిందని తమ ప్రభుత్వం చేతల ద్వారా చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కే టి పి ఎస్ ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస బాబు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరా వు, ఏపీఆర్ఓ అస్గర్ హుస్సేన్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ప్రెస్ క్లబ్ నిర్మాణదాత నల్ల సురేష్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ సుభాని, గౌరవాధ్యక్షులు సంజీవ్ కుమార్, సలహాదారులు చంద్ర నరసింహారావు, కోశాధికారి రజాక్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, ఏ. అబ్బురామ్, ఆర్ కృష్ణమూర్తి, జైనుల్లాబద్దీన్, జగదీష్, వాజిద్, వై. శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, ఉదయ్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, దేవి ప్రసన్న, నాగా సీతారాములు, సిపిఎం, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు దొడ్డా రవికుమార్, సాయిబాబు, వీసంశెట్టి పూర్ణ, మాస్ లైన్ నాయకులు నిమ్మల రాంబాబు, ఐ ఎన్ టీ యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ జలీల్, 15 35 జాతీయ అధ్యక్షులు ఎంఏ వజీర్, టిఆర్వికేఎస్ రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్, 327 రాష్ట్ర కార్యదర్శి ఎంఏ మజీద్, 1104 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, కోటే శ్వరరావు, సిఐటియు రాష్ట్ర నా యకులు అంకిరెడ్డి నరసిం హారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో సత్కరించి, మెమొంటోలను అందజేశారు.

# పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ



**సికె న్యూస్ ప్రతినిధి,కొత్తగూడెం/ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి మేదరబస్తీలో కౌన్సిలర్ పూర్ణ తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని , ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నగరం అల్లీపురం కొత్తగూడెం ప్రాంతానికి చెందిన శీతల రామసంగం తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని, సహకారనగర్ లో కిలారు రామకృష్ణ తండ్రి ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. ఇంకా పలువురు మృతుల కుటుంబాలను కూడా మంత్రి పొంగులేటి పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెనిగళ్ళ నాగేశ్వరరావుని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను అందించిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి:**గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను అందించిన అనంతరం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్..

గీత కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.. గీత కార్మికులు చెట్లు ఎక్కినప్పుడు ప్రమాదం బారిన పడకుండా ఆధునిక టెక్నాలజీ తో కిట్లను రూపొందించాం.. హైదరాబాద్ ఐఐటీ ప్రత్యేకంగా కిట్ల రూపకల్పన చేసింది.. గీత కార్మికులను అన్ని రకాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం.. ఈత,తాటి వనాల పెంపు ద్వారా గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు కృషి చేస్తున్నాం.. ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకుంటాం.. ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు ప్రభుత్వం ఐదు లక్షల ఏక్స్ గ్రేషియా అందిస్తుంది

# ఘనంగా తెలంగాణ ఉద్యమ కళాకారుడు, విద్యావంతుడు నల్ల కృష్ణ స్వామి 3వ వర్ధంతి

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (యం) మండలం మొరిపిరాల గ్రామంలో తెలంగాణ ఉద్యమ కారుడు, ఉద్యమ కళాకారుడు,ఉన్నత విద్యావంతుడు,దండోరా ఉద్యమ శ్రేయోభిలాషి,మొరిపిరాల మాజీ విద్యాకమిటి చైర్మన్ అమరుడు నల్ల కృష్ణ స్వామి 3 వ వర్ధంతి సందర్భంగా మొరిపిరాల గ్రామంలో

నల్ల కృష్ణ స్వామి చిత్రపటానికి కుటుంభ సభ్యులు మరియు యన్ కే యస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కి,సమాజ వికాసానికి,సామాజిక చైతన్య అంశాల్లో పురోగతి సాధనకై కృషి చేసిన నల్ల కృష్ణ స్వామి ఆశయాల ను ప్రజలకు సమాజానికి సేవా కార్యక్రమాలను యన్ కే యస్ ఫౌండేషన్ ద్వారా విడతల వారీగా ముందుకు తీసుకెల్తామని తెలియజేయడం జరిగింది.తాను బాగ స్వామి గా శ్రేయోభిలాషి గా మంద కృష్ణ మాదిగ నేత్రుత్వం లో సాగిన మాదిగ దండోరా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచాడని దండోరా ఉద్యమం ఫలితం ముద్దాడడం కృష్ణ స్వామి కల అని అది నేడు నెరవేరిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కటుంభ సభ్యులు,

యన్ కే యస్ ఫౌండేషన్ డైరెక్టర్స్ నల్ల గేహల శ్రీ,నల్ల గౌతమీ శ్రీ, నల్ల కల్పన,నల్ల నర్సయ్య, నల్ల మల్లమ్మ,మేడి నరేష్, మేడి మాధవి,మేడి నిహాన్స్ సాహు,నల్ల శంకర్ స్వామి, యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.







# కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

- ఐ ఎన్ టి యు సి
- రాష్ట్ర అధ్యక్షులు
- ఎరగాని నాగన్న గౌడ్
- ముగిసిన జానపద కళాకారుల సంబరాలు





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఆగస్టు 26:** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జానపద కళాకారుల సంబరాల కార్యక్రమం ఘనంగా ముగిసింది.

ఆఖరి రోజు కార్యక్రమాన్ని రాష్ట్ర ఐఎన్టియుసి నాయకులు ఎరగని నాగన్న గౌడ్ పార్టీ పట్టణ శివాలయం చైర్మన్ అమర్ గౌడ్ లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులను ప్రభుత్వమే ఆదుకోవాలని కళోత్సవాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కళాకారులు కూడా ప్రజలకు సంబంధించిన కళలను ప్రదర్శించాలని కోరారు.

అనంతరం హైదరాబాద్ కళాకారులచే శ్రీ కృష్ణ నృత్య ప్రదర్శన అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కళాకారులు శ్రీమతి సాదా వీరమని, సత్యపాల్ ఇతర కళాకారులపై ప్రదర్శించిన పలనాటి యుద్ధం రాయబారం శీను ప్రేక్షకులను ఉర్రూతలూగించింది.

శ్రీశైల దేవస్థానం నటరాజ కళానికేతన్ ఆచార్యులు శ్రీ సాయి కుమార్ ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది.

అమ్మ డాన్స్ అకాడమీ కళాకారుల నృత్యాలు, టీవీ సినీ ఆర్టిస్ట్ విజయ రాణి, నంది గరుడ అవార్డు గ్రహీత రాష్ట్ర రంగస్థల ప్రఖ్యాత నటులు అర్జున్ రావు కలిసి నటించిన మాయల ఫకీరు సంగు దృశ్య నాటిక ప్రేక్షకుల మదిని దోచుకుంది. అనంతరం

మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన జానపద కళాకారుల సంబరాల కార్యక్రమాలను జయప్రదం చేసిన కళాకారులను కార్యక్రమానికి సహకరించిన దాతలను నిర్వాహకులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జానపద కళోత్సవాల కోశాధికారి జొన్నలగడ్డ గోవిందు, డాన్స్ మాస్టర్లు కస్తాల వీరబాబు,నాంజి,ఇట్టి మల్ల వినోద్, దొంతగాని మణిదీప్, భద్రాచలం, దాసరి సుకన్య,అఖిల తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు ఓ ఎస్ డి శ్రీ సాయి చైతన్య కుటుంబ సమేతంగా



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట సి కె న్యూస్ ఆగస్టు 26 :** ఈరోజు యాదగిరిగుట్టలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోవడం జరిగింది వారి వెంట తల్లి ,సాయి చైతన్య అన్న స్థానక తెలుగుదేశం పార్టీ నాయకులు భువనగిరి పార్లమెంటరీ పార్టీ అధ్యకులు కృష్ణ చారి ఆలేరు నియోజకవరం ఇంచార్జ్ రేగు బాల నర్సయ్య యాదగిరిగుట్ట మండలం పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ పట్టణ శాఖ అధ్యక్లులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్ పట్టణ శాఖ కార్య దర్శి మునగర్ల శ్రీ శైలం యాదవ్ శేష గిరిరావు దుర్గపతి కృష్ణ గౌడ్ రాజా సింగ్ తదితరులు పాల్గొన్నారు

# పల్లెర్ల లో కుట్టుమిషిన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు (ఎం),ఆగష్టు 26:- యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో కుట్టుమిషిన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ కౌన్సిల్ మరియు తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణరంగ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో 90 రోజులు శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషిన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక మహిళ ప్రతీ ఒక నైపుణ్య రంగాలలో పాల్గొనాలని ప్రతి కుటుంబంలో జీవన నైపుణ్యాలను మెరుగు పరచాలని అన్ని రంగాలలో పాల్గొనాలని లేబర్ కార్డ్ ఉన్న ప్రతి మహిళ ఇలాంటి సదుపాయాలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్త ప్యాక్స్ చెర్మెన్ శేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి సిఐడిసి ఇంచార్జ్ హరికృష్ణ శ్రీనివాస్ మధు ట్రైనర్ చేతన్య మాజీ ప్రజాప్రతినిధులు లబ్దిదారులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

- షాద్ నగర్ పట్టణ సీఐ సి. విజయ్ కుమార్
- వినాయక చవితి అందరూ కలిసిమెలిసి మంచి ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

**సి కే న్యూస్ : ఆగస్టు 26 :** వినాయక చవితి పురస్కరించుకొని మండపాలు పందిళ్ల ఏర్పాటు కోసం తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని షాద్ నగర్ పట్టణ సీఐ సి. విజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం పోలీస్ స్టేషన్ లో సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ నిర్వహించడం జరిగింది. ఈ కమిటీ లో భాగంగా నియమ నిబంధనలు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసిన మండపాల వద్ద భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. మండే స్వభావం కలిగిన వస్తువులను ప్రతిమల దగ్గర ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు..ఎలాంటి ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. డీజే సౌండ్ సిస్టమ్, రికార్డింగ్ డ్యాన్సులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం జరిగే సమయంలో ఆయా ప్రాంతాల్లో అన్నీ రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పంచాయతీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు..

**ఇలా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

- వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రతి గణేష్ మండలి వారు ముందుగా పోలీస్ శాఖ నుండి ఆన్లైన్ లో %ష్ట్రజూం://జూశీశ్రీఱఎవజూశీత్ఖుశ్రీ.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీజ.ఱఅ/ఱఅఎవఞ.ష్ట్రఎ%లింక్ ద్వారా అనుమతి తీసుకోగలరు..
- వినాయక చవితి మండపాలు, పందిళ్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తగిన వివరాలను సంబంధిత పోలీసు స్టేషన్లో తెలియజేయాలి..
- వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్న స్థలానికి చెందిన యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి.
- మండపాల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ తీగలు, ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో తగిన జాగ్రత్తలు వహించాలి..
- విద్యుత్ తీగలు, ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో తగిన జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లాంటి ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన వైరింగ్ చేయించాలి..
- గణేష్ విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనానికి సంబంధించిన వివరాలను విధిగా తెలియజేయాలి. ఏమైనా మార్పులుంటే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- రాత్రివేళ మండపాల వద్ద నిర్వాహక కమిటీ సభ్యులు, ప్రతినిధులు కాపలా ఉండాలి. రాత్రి వేళల్లో మండపాల వద్ద విలువైన వస్తువులను ఉంచరాదు. మండపాలు, పందిళ్ల వద్ద శబ్దకాలుష్య క్రమబద్ధీకరణ, నియంత్రణ నిబంధనలు- ప్రకారం స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలి..





- నిమజ్జనానికి ఉపయోగించే వాహనం మంచి కండీషన్లో ఉండేలా జాగ్రత్త పడాలి. అలాగే లైసెన్స్, అనుభవం కలిగిన డ్రైవర్లను నియమించాలి.
- ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే వెంటనే పోలీసు అధికారులకు తెలియజేయాలి. వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు...ఈ కార్యక్రమం లో ఎస్సైలు బలరాం సుశీల రామచందర్ వినాయక మండపాల నిర్వాహకులు కౌన్సిలర్లు మండల గ్రామపంచాయతీ సర్పంచులు వార్డ్ మెంబర్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే దుద్దిళ్ళ ఎజెండా : మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**సి కె న్యూస్ మంథని/రామగిరి ఆగస్టు 26:** దశాబ్ద కాలం పైగా పోరాటం చేస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతున్న రాజాపూర్,బుధవారం పేట గ్రామ రైతులకు తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో 708.16 ఎకరాల రైతులకు నూతన పాసుపుస్తకాలు రానున్నాయి. ఇన్నాళ్ళూ ఎన్నో పోరాటాలు చేసిన తమకి నూతన పాసుపుస్తకాలతో పాటు ఇకనుండి రైతుకు సంబంధించిన రైతు బంధు,రైతు భీమా,క్రాప్ లోన్స్ మరియు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందబోతున్నాయని తెలిసి రైతులు హర్షం వ్యక్తం చేసారు.రైతులు కృతజ్ఞతగా శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి మంత్రి శ్రీధర్ బాబు అని రానున్న రోజుల్లో రాజాపూర్, బుధవారం పేట గ్రామ రైతులకు మరింతగా న్యాయం చేయడానికి శ్రీధర్ బాబు కృషిచేస్తున్నారన్నారు. దేశానికి రైతు వెన్నెముక అని అలాంటి రైతులకు ఎంతచేసినా తక్కువే అని, శ్రీధర్ బాబు ఆ విషయం లో ముందు వరుసలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, రాజాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు పుల్లెల కొమురయ్య,తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క - కొమరయ్య గౌడ్, మాజీ సర్పంచ్,%ఖూా% చైర్మన్ బుద్దర్తి బుచ్చయ్య,మాజీ జడ్పీటీసీ ఏల్లె రామ్మూర్తి,రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం,రామగిరి మండల ప్రచార కన్వీనర్ ముస్త్యాల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ వేగోలపు శ్రీనివాస్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్,తాజామాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్,తాజా మాజీ సర్పంచ్ మొగిలి నరేష్ యాదవ్, రాజాపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లెల సతీష్,పాశం కొమరయ్య,మాజీ ఉప సర్పంచ్ %వీణ%.చోటమియా, బావు రాజమల్లు,రాజాపూర్ గ్రామ మహిళ కాంగ్రెస్ నాయకురాలు రేణుక, స్వరూప మరియు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు తండ గోపీనాథ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలి





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

గ్రామానికి చెందిన తండా గోపీనాథ్ పుట్టినరోజు సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి కేకు కటింగ్ చేసి తినిపించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్త ప్యాక్స్ చెర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ తండా నర్సింహా జిల్లా మండల నాయకులు మరియు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి సుదర్శన్ వెంకన్న ఎల్లయ్య యూత్ అధ్యక్షులు రవికుమార్ లోడి నరేష్ నవీన్ రాజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ లో విజేతలుగా నిలవండి.

- మెయిన్స్లో విజయం సాధించిన వారికి రూ.లక్ష అందజేస్తాం...
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి.
- సివిల్స్ లో తెలంగాణ సత్తా చాటి తెలంగాణ.
- గౌరవాన్ని జాతి స్థాయిలో నిలపాలి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.
- సివిల్స్ మెయిన్స్కు క్వాలిఫై అయిన 135 మందికి
- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద రూ.లక్ష చొప్పున చెక్కుల అందజేత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 26,** జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం పెరగాలని.. ముఖ్యంగా సివిల్స్ లో మన వారి సంఖ్య పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యత నిధులతో ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ మెయిన్స్కు ఎంపికైన 135 మందికి అభ్యర్థులకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో రూ.లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సివిల్స్లో ఎంపిక కావడమనే ఏకైక లక్ష్యమే ఉండాలని, కుటుంబ, ఆర్థిక, ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సూచించారు. మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధిస్తే మరో లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తెలంగాణ మేధోసంపత్తిని దేశవ్యాప్తం చేయాలన్న ఉద్దేశంతో సివిల్స్ కు హాజరవుతున్న యువతకు ఆర్థిక ఇబ్బందులు తగ్గించడానికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించి తొలివిడతగా 135 మంది తెలంగాణ వ్యాప్త అభ్యర్థులకు ఒక్కొక్కరి కి లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ విశిష్టమైన పథకం రూపకల్పనకు కృషిచేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ సింగరేణి సంస్థ సహకారాన్ని ప్రశంసించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద వర్గాల పిల్లలు ఆర్థిక ఇబ్బందుల వల్ల సివిల్స్ లక్ష్యానికి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సహకారం అందించడం ద్వారా ఎక్కువ మంది సివిల్స్ పట్ల ఆసక్తి పెంచుకోవడం కోసం ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. సింగరేణి సహకారంతో అమలు తెలుపుతున్న ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న అభ్యర్థులందరూ తమ లక్ష్యసాధన పైన దృష్టి ఉంచి ఎక్కువమంది విజయం సాధించాలని , తెలంగాణ గడ్డకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సివిల్స్ అభ్యర్థుల కోసం సింగరేణి సౌజన్యంతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం వినూత్నమైన పథకమని దీని వల్ల తెలంగాణ నుంచి ఎక్కువమంది సివిల్స్ లో విజయం సాధిస్తారన్నారు.

ఈ కార్యక్రమానికి ముందుగా సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ సభకు స్వాగతం పలుకుతూ ఈ పథకం ప్రారంభించిన నెల రోజుల్లోనే 172 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా అర్హులైన 135 మందిని ఎంపిక చేసామని వీరిలో ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలో 21 మంది, ఓబీసీ కేటగిరీలో 62 మంది, ఎస్సీ కేటగిరీ నుంచి 19 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి33 మంది ఉన్నారన్నారు. వీరిలో 22 మంది యువతులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. 135 మందికి స్వయంగా చెక్కులు ఇచ్చిన ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సాధారణంగా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనే మంత్రులు లేదా ఎమ్మెల్యేలు ఐదు లేక పది మందికి చెక్కులు స్వయంగా అందజేయటం చూస్తుంటాం. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరైన 135 మందికి కూడా తాను చెక్కులు ఇవ్వటానికి ఉంటామని చెప్పి అందరికీ చెక్కులను పంపిణీ చేయడం విశేషం. దీనిపై సివిల్ అభ్యర్థులు



తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ , కమ్యూనికేషన్స్ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఖమ్మం ఎంపీ శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, చెన్నూరు శాసన సభ్యులు వివేక్ వెంకటస్వామి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, డాక్టర్ కవ్వంపల్లి సత్యా నారాయణ, రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ బి.జనప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎన్ వి కే శ్రీనివాస్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్డీఎం సుభాని, అధికారుల సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంత చిన్నదానికేనా : సెల్ ఫోన్ చార్జర్ కోసం గొడవ.. మహిళను చంపేసిన యువకుడు




ప్రతి చిన్న విషయానికి జనాలు ఆవేశానికి గురవుతున్నారు. ఒక్కోసారి ఈ ఆవేశం కట్టలు తెగి.. హత్యలకు దారితీస్తుంది. కుత్బుల్లాపూర్? ... దుండిగల్? పరిధిలో సెల్? ఫోన్? చార్జర్? కోసం ఓ యువకుడు మహిళను చంపిన కేసును పోలీసులు రెండు చేధించారు.. వివరాల్లోకి వెళ్తే...కుత్బుల్లాపూర్ దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి దుండిగల్ తండా రెండు రోజుల క్రితం శుక్రవారం ( ఆగస్టు 23) నాడు జరిగిన జరుపాల శాంతి అనే మహిళ హత్య కేసును 48 గంటలలో ఛేదించిన పోలీసులు...నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్ కు తరలించారు.
దుండిగల్ పీఎస్? పరిది తండా లో కల్లు మద్యం విక్రయిస్తూ బెల్ట్ షాపు నిర్వహించే శాంత(50) తన దుకాణం పక్కన రెండు రోజుల క్రితం విగతజీవిగా పడి ఉంది. గమనించిన స్థానికులు సమాచారం అందించగా పోలీసులు వెళ్లి చూడగా గాయాలపాలై విగతజీవిగా ఉంది. మొదటగా ఆత్మహత్యగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ... తరువాత శాంతిని ఎవరో హత్య చేసినట్లుగా అనుమానించారు.. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి రావుల కమల్ కుమార్ ఆమెను హత్య చేసినట్లుగా గుర్తించారు. కమల్ కుమార్ గ్రామ సమీపంలోగల ఆల్ట్రాక్లీన్ సర్వీసెస్ కంపెనీలో మెయింటెనెన్స్ సూపర్ వైజర్ గా పనిచేస్తున్నాడు. సిసి కెమెరాల ఆధారంగా నిందితుడు కమల్ కుమార్ ను గాగిల్లాపూర్ %ఇ%రోడ్డు వద్ద నిందితుడిని అదుపులోకి విచారించగా నేరాన్ని అంగీకరించాడు.నిందితుడు .. మృతురాలితో మొబైల్ చార్జర్ కోసం గొడవపడ్డాడని..మృతురాలు శాంత అసభ్య పదజాలం దుర్భాషలాడడంతో నిందితుడు కొట్టి తోయడంతో కిందపడి గాయాల పాలై అరుస్తుండంతో.. అరవకుండా ఉండేందుకు భయంతో నోరు మూయడంతో ఆమె ఊపిరి ఆడక మరణించిందని తెలిపాడు. ఈ మేరకు నిందితుడిని రిమాండుకు తరలిస్తున్నట్లు మేడ్చల్ డి.సి.పి తెలిపారు.

## సౌదీ ఎడారిలో : GPS కట్ అయ్యి తెలంగాణ యువకుడు మృతి





హైదరాబాద్: సౌదీ అరేబియాలోని ఏడారిలో చిక్కుకుని తెలంగాణకు చెందిన యువకుడు మృతి చెందాడు. ఫ్రెండ్ తో కలిసి బయటకు వెళ్లినప్పుడు సడెన్ గా జీపీఎస్ కట్ కావడం.. ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో ఫ్రెండ్ తో కలిసి ఏడారిలోనే చిక్కుకుపోయాడు. నాలుగు రోజులు తిండి లేక, నీళ్లు లేక అతడితో పాటు అతని స్నేహితుడు కూడా మరణించారు.

**అసలేం జరిగిందంటే..**

కరీంనగర్ కు చెందిన మహ్మద్ షాజాద్ ఖాన్ ( 27 ఏళ్లు) గత మూడు సంవత్సరాలుగా సౌదీలోని టెలికమ్యూనికేషన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఆగస్టు 19న షాజాద్ సూడానీస్ అనే తన సహోద్యోగితో సౌదీలోని రుబ్ అల్ ఖలీ ఓ చోటకు వెళ్లారు. సడెన్ గా జీపీఎస్ సిగ్నల్ రావడం ఆగిపోయింది. కారులో పెట్రోల్ కూడా అయిపోయింది. ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ కావడంతో నాలుగు రోజులు ఏడారిలోనే చిక్కిపోయారు. విపరీతమైన ఎండ వేడి, ఫుడ్, నీళ్లు లేక వాళ్లిద్దరు అక్కడే మరణించారు. ఆగస్టు 22న కారు పక్కన ఇసుక తిన్నెలలో వాళ్ల మృతదేహాలను గుర్తించారు. సౌదీలో విపరీతమైన ఎండ వేడికి ఈ ఏడాది హజ్ యాత్రికులు పెద్ద సంఖ్యలో మరణించారు.

## బీఆర్ఎస్ నేతలే నాళాలు, చెరువుల స్థలాలు కబ్జా చేశారు: రవీంద్రనాథ్



గ్రేటర్‌లో నాళాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను స్వాగతిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర కార్మిక విభాగం కార్యదర్శి వి వి రవీంద్రనాథ్ నాయుడు అన్నారు. హైడ్రా చేపడుతున్న అక్రమ కూల్చివేతలను అడ్డుకునేందుకు మాజీ మంత్రులు కేటీఆర్ ,హరీష్ రావులు ప్రయత్నించడం విడ్డూరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఆర్టిసి క్రాస్ రోడ్ లోని పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జంట నగరాలలోని ప్రజలకు గతంలో తాగునీటిని అందించిన చెరువులను పునరుద్ధరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పేర్కొన్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జంట నగరాలలో అనేక చెరువుల స్థలాలు.... నాలాల స్థలాలు బీఆర్ఎస్ నేతలు కబ్జా చేసి లేఅవుట్లు ఏర్పాటు చేసి వాటిని అమ్ముకొని కోట్ల రూపాయలు అర్జించారని తెలిపారు . హైడ్రా చట్టపరంగా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తుంటే కేటీఆర్ , హరీష్ రావులు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. చెరువులు నాళాలను ఆక్రమించిన వారిలో అధిక శాతం టిఆర్ఎస్ నేతలు ఉన్నందునే వారు హైడ్రాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. చెరువులలోని ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ల స్థలాలను కాపాడకపోతే భవిష్యత్తులో అనేక పర్యావరణ సమస్యలు తలెత్తుతాయని ఆయన పేర్కొన్నారు. ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లలో ఎవరు ఆక్రమించిన, అక్రమ నిర్మాణాలు జరిపిన రాజకీయాలకు అతీతంగా కూల్చివేయాలని ఆయన సీఎం ను కోరారు. నాలాలు, వాటి పరిసర ప్రాంతాలను కబ్జా చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూడా తొలగించి వర్షాకాలంలో నీటిముంపు సమస్యలు లేకుండా చూడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కోరారు. హైడ్రా చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమం పై సర్వత్ర చర్చ జరుగుతుందని అందరూ స్వాగతిస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి హైడ్రాకు మద్దతుగా తాము నిలబడతామని తెలిపారు.

# సీజనల్ ఫీవర్స్.... ఏ జ్వరాన్ని ఎలా గుర్తించాలి..

వానాకాలం అంటే జల్లులతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. అదే సమయంలో చుట్టూ ఉన్న పరిసరాలు ఎన్నో రకాలైన సూక్ష్మజీవులు పెరగడానికి అనువుగా ఉంటాయి. దీంతో సీజనల్ వ్యాధులు డేంజర్ బెల్స్ మోగిస్తుంటాయి. ప్రత్యేకించి ఈ మధ్య స్వల్ప విరామంతో అడపాదడపా కురుస్తున్న వానలతో దోమల వృద్ధి పెరిగింది. దీంతో డెంగీ, మలేరియా, చికున్‌గున్యా లాంటి విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక వాతావరణంలో మార్పుల కారణంగా జలుబు,దగ్గు, జ్వరం పీడిస్తున్నాయి.. సీజనల్? ఫీవర్స్?ను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. . .
తొలకరి మొదలైంది.. రోజూ వర్షాలు కురుస్తుండడంతో వీధుల్లో నీరు నిల్వ చేరుతోంది. దోమలు వ్యాప్తి చెందుతుండడంతో సీజనల్ వ్యాధుల విజృంభణ ప్రారంభమైంది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెల్లడిస్తున్నారు. జ్వరం.. జలుబు వచ్చిన వెంటనే చికిత్స పొందాలని కోరుతున్నారు. ప్రాణాంతకం కాకముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**టైఫాయిడ్ జ్వరాన్ని ఎట్లా గుర్తుపట్టాలి?**

మామూలు వారం రోజు రోజుకీ తగ్గుతుంది. టైఫాయిడ్ జ్వరం పొద్దున తక్కువగా ఉంటుంది. సాయంత్రానికి బాడీ టెంపరేచర్? పెరుగుతుంది. రాత్రికల్లా హైటెంపరేచర్ కు చేరుకుంటుంది. ఒళ్లు నొప్పులు, పొట్టలో నొప్పి ఉంటాయి. టైఫాయిడ్ వస్తే బాడీ టెంపర్ చర్ పెరుగుతూ ఉంటుంది. కానీ తగ్గదు ఈ లక్షణం ఆధారంగా జ్వరాన్ని టైఫాయిడ్ గా అనుమానించాలి

**టైఫాయిడ్ ఎందుకొస్తుంది?**

మనం తినే ఆహారం. తాగే నీళ్లు కలుషితం కావడం వల్ల టైఫాయిడ్ వస్తుంది. వర్షాకాలంలో నీటి కాలుష్యం ఎక్కువ కలుషిత నీటిలో సాల్మొ నెల్లా బ్యాక్టీరియా ఉంటుంది.సాల్మొ నెల్లా బ్యా క్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తే ..... చర్మంపై ఎర్రని మచ్చలు (రోజ్ స్పాట్స్) ఏర్పడతాయి. నాలుగు రోజులు ట్రీట్ మెంట్ చేస్తే తగ్గిపోతుంది. రెండు వారాలపాటు మందులు వాడాలి.

**మూడు రోజుల్లో మలేరియా మాయం**



ప్లాస్మోడియం వైవాక్స్ ప్లాస్మోడియం ఫాల్సిఫెరం అనే వైరస్ వల్ల మలేరియా వస్తుంది. మలేరియాకు మూడు రోజులు, అయిదు రోజుల కోర్సు ఉంది. ఈ మందులు వేసుకుంటే ఈజీగా తగ్గు తుంది. రోగ తీవ్రత కారణాలను బట్టి మూడు రోజులు అయిన రోజులు కోర్సు వాడాలి.
స్వైన్ ఫ్లూ వస్తే.. రెండో రోజు. మూడో రోజు జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, తలనొప్పి పెరుగుతాయి. నెమ్మదిగా ఆయాసం వస్తుంది. మామూలు జ్వరానికి నాలుగైదు రోజులకు లంగ్ ఎఫెక్ట్ అవుతుంది. కానీ స్వైన్ ఫ్లూ వస్తే మాత్రం రెండో రోజే లంగ్ ఇన్ఫెక్ట్ అవుతుంది.

**డెంగ్యూ ఫీవర్?..**

డెంగ్యూ ఫీవర్? ఏడిస్? అనే జాతికి చెందిన దోమలు కుట్టడం వల్ల వస్తుంది. ఈ దోమల్లో డెంగ్యూ వైరస్? లు ఉంటాయి. దోమ కుట్టినప్పుడు ఇవి రక్తంలోకి చేరతాయి. తీవ్రమైన జ్వరం. కీళ్ల నొప్పులు ఉంటాయి. డెంగ్యూకి కారణమైన ఏడిస్ దోమ ఎక్కువగా పగటి వేళల్లోనే కుడుతుంది. పగలు దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలి. డెంగ్యూ జ్వరం వల్ల రక్తంలో ప్లేట్ లెట్స్ తగ్గుతాయి. చిగుర్లు, కండరాల్లో రక్తస్రావం అవుతుంది. దెబ్బతగిలితే రక్తస్రావం ఆగిపోవడం ఆలస్యం అవుతుంది. ప్లేట్ లెట్స్ పడిపోతే రక్తం ఎక్కించాల్సిన అవసరం వస్తుంది. ఈ దోమలు కుట్టకుండా ఉండాలంటే ఇంటికి దగ్గర్లో నీళ్లు నిల్వ ఉండే ప్రదేశాలు లేకుండా చేయాలి. ఏసీలు, కూలర్లు, పాత టైర్లు, డస్ట్ బిన్లు ఈ దోమలకు అడ్డాలు. అవి లేకుండా చూసుకోవాలి.

**రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ :** పిల్లలకు వచ్చే జ్వరాల్లో ఇదే ఎక్కువ. ఇది ఊపిరితిత్తులను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. పసి పిల్లలు ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడతారు.
లక్షణాలు: జ్వరం... ముక్కు వెంట నీరు కారడం .... గొంతునొప్పి ....తలనొప్పి (తీవ్రత తక్కువగా ఉంటుంది.)

**రైనో వైరస్ :** ఈ వైరస్ వల్ల జ్వరంతోపాటు ఇతర సమస్యలు కూడా ఉంటాయి. ఎక్కువ మంది ఈ జ్వరంతోనే బాధపడుతుంటారు.
**లక్షణాలు :** తుమ్ములు... లో జ్వరం.... తలనొప్పి..... గొంతునొప్పి..... దగ్గు.... కండరాల నొప్పులు .... ఆకలి లేకపోవడం

**స్వైన్ ఫ్లూ:** ఇన్ ఫ్లుయెంజా వైరస్ ల వల్ల వచ్చే జ్వరాన్ని స్వైన్ ఫ్లూఅంటారు. ఈ వైరస్? లు నాలుగు రకాలు. హెచ్1 ఎస్1, హెచ్ 1ఎన్2 ,హెచ్3 ఎస్? 1,హెచ్3 ఎస్? 2. కె వీటిలో హెచ్1 ఎన్1 వైరస్ వల్లనే ఎక్కువ మందికి స్వైన్ ఫ్లూ సోకుతోంది.
**లక్షణాలు :** జ్వరం.... ఒళ్లునొప్పులు.... దగ్గు.... తలనొప్పి... గొంతునొప్పి... అలసట

**జ్వరానికి పండ్ల రసాలే మందు**

కొన్ని వైరస్ లు నీళ్లు, ఆహారం ద్వారా మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇవి ప్రాణాలు తీసేవేమీ కాదు. నీళ్లు, ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి. కాబట్టి జీర్ణ సంబంధమైన సమస్యలు తీవ్రంగా ఉంటాయి. కడుపులో నొప్పి, నీళ్ల విరేచ నాలు, వాంతులు, తలనొప్పి వస్తాయి. కొందరిలో దగ్గు కూడా ఉంటుంది. ఈ సమస్యలేవీ ప్రమాదం కాకున్నా బాడీ డీ హైడీషన్ (శరీరం నుంచి నీరు బయ టిడిపోవడం) వల్ల బీపీ తగ్గిపోవడం వల్ల ప్రాణాంతకంగా మారొచ్చు. ఇలాంటి జ్వరాలు వస్తే ఓఆర్ ఎస్ నీళ్లు, పండ్ల రసాలు, జావలాంటివి తీసుకుంటే ఏమీ కాదు, డీహైడ్రేషన్ మెయింటెయిన్ చేస్తే త్వరగా కోలుకుంటారు. వాంతులు, విరోచనాలు రెండో రోజు తగ్గకపోతే హాస్పిటల్? కు పోవాలి.

# వేడి వేడిగా అన్నం తింటున్నారా.. ఇదిగో ఇలాంటి సమస్యలు వస్తాయి..!



అందరికి హాట్ ఫుడ్ తినాలని కోరిక ఉంటుంది. వాస్తవానికి వేడి ఆహారం చాలా రుచిగా ఉంటుంది. ఈ కారణంగా చాలా మంది ఆహారం వేడిగా ఉన్నప్పుడే తింటారు. కానీ ఇది శరీరానికి హానిని కూడా కలిగిస్తుంది. చల్లటి ఆహారం రుచిగా లేకపోయినా... వేడి వేడిగా తినడం మంచిది కాదు. వేడి ఆహారాన్ని ఎక్కువగా తినడం వల్ల శరీరానికి ఎలాంటి హాని కలుగుతుందో తెలుసుకుందాం. వేడి ఆహారాన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల కడుపు దెబ్బతింటుంది. పొట్టలోపల ఉండే సున్నితమైన చర్మం పాడైపోతుంది. ఇలా చేయడం వల్ల కొన్నిసార్లు కడుపులో మంట, నొప్పి ఏర్పడుతాయి.
పొట్టకు నష్టం: ఆహారం అతిగా వేడిగా తినడం ఆరోగ్యానికి హానికరం. వేడి ఆహారాన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల కడుపు దెబ్బతింటుంది. పొట్టలోపల ఉండే సున్నితమైన చర్మం పాడైపోతుంది. ఇలా చేయడం వల్ల కొన్నిసార్లు కడుపులో మంట, నొప్పి ఏర్పడుతాయి.ఇది కడుపులో చికాకు ... కడుపు పూతలకి కూడా కారణమవుతుంది. చాలా వేడి ఆహారాన్ని తినడం వల్ల ఎసిడిటీ, వికారం మరియు వాంతులు వచ్చే ప్రమాదం ఉంది. నాలుక కాలిపోతుంది.. కొన్నిసార్లు ప్రజలు వేడి ఆహారం తినే ప్రక్రియలో నాలుకని కాల్చుకుంటారు. ఇలా చేయడం వల్ల నోటిలోపల చాలా సమస్యలు వస్తాయి. ఆహారం తీసుకోవడంలో
ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలా పొరపాటున జరిగినా కాలిన ప్రాంతం నయం కావాలంటే చాలా రోజులు పడుతుంది. అప్పుడు చల్లని ఆహారాన్ని మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. దంతాలకు నష్టం: నిపుణుల అభిప్రాయం ప్రకారం.. చాలా వేడి, చాలా చల్లదనం దంతాలకు హాని కలిగిస్తుంది. చాలా వేడి ఆహారాన్ని తీసుకోవడం వల్ల దంతాలలో ఉండే ఎనామిల్ పగుళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీని వల్ల దంతాల ఆరోగ్యం పాడవుతుంది. దీంతో పాటు దంతాల అందంపై కూడా చెడు ప్రభావం చూపుతుంది.
**గొంతు మంట :** వేడి-వేడి ఆహారాన్ని తినడం వల్ల గొంతుకు చాలా నష్టం జరుగుతుంది. దీని కారణంగా గొంతు లోపలి నుంచి కాలిపోతుంది. వాపు వస్తుంది. ఈ సమస్యని అనేక హెూం రెమిడీస్‌తో తగ్గించుకోవచ్చు. కానీ ఒక్కోసారి పెద్దగా మారినప్పుడు వైద్యుని సలహా తీసుకోవడం కచ్చితంగా అవసరం. దీని ప్రభావం చాలా రోజులు ఉంటుంది. కొన్నిసార్లు చాలా వేడి ఆహారాన్ని తినడం వల్ల గొంతులో వాపు వస్తుంది మరియు ప్రేగులు కూడా దెబ్బతింటాయి.



# కృష్ణాష్టమి వేడుకల్లో ఆర్యావర్ధన్

కోటాను కోట్ల ప్రజల ఆరాధ్య దేవుడు శ్రీ కృష్ణుడు జన్మదినం సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో చిన్నారులు రాధ-కృష్ణుడి ల వేషాదారణలతో అలరించారు.ఈ సందర్భంగా భాషనాయక్ తండాలో హనుమ-రాజేశ్వరి దంపతుల కుమారుడు ఆర్యావర్ధన్ కృష్ణుడి వేషంతో సందడి చేసిండు. చిన్నారుల వేషాదారన చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## పంచేంద్రియాల ఎక్సర్‌సైజ్ చాలా ముఖ్యం

స్పర్శ, చూపు, వినికిడి, వాసన, రుచి... పంచేంద్రియాలు అనే ఫైవ్? సెన్సెస్. చిన్న పిల్లల్లో బ్రెయిన్ పవర్ బాగుండాలని ఫైవ్? సెన్సెస్‌కు సంబంధించిన ఎక్సర్‌సైజ్‌లు ప్రత్యేకంగా చేయిస్తుంటారు. పెద్దవాళ్ల మానసిక, శారీరక ఆరోగ్యానికి కూడా ఫైవ్ సెన్సెస్ ఎక్సర్‌సైజ్ చాలా ముఖ్యం అంటున్నారు సైకియాట్రిస్ట్, ఆక్యుపేషనల్ థెరపిస్ట్‌లు.

పిల్లలనే కాదు వయసుతో సంబంధం లేకుండా పెద్దవాళ్లు మానసికంగా ఆరోగ్యంగా, మెరుగ్గా ఉండాలంటే ఈ ఐదు ఇంద్రియాలను తెలివిగా వాడాలన్నది థెరపిస్ట్?లు చెప్తున్నమాట. సెన్సరీ యాక్టివిటీల వల్ల స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. ఇది మెడికల్ ట్రీట్‌మెంట్‌లో ఒక భాగమైంది. ఒకటి రెండు ప్రయోజనాలు కాదు బోలెడన్ని లాభాలు ఉన్నాయి. స్ట్రెస్? మేనేజ్‌మెంట్, యాంగ్జైటీ, మానసికంగా ఎదురయ్యే ఛాలెంజెస్? ఎదుర్కోవడం వంటివి వాటిలో కొన్ని. సెన్సరీ ఎక్సర్?సైజ్?లను వ్యక్తిగత అవసరాలను, ప్రాధాన్యతలను బట్టి ఎవరికి వాళ్లే తయారుచేసుకోవచ్చు. వాటిని రెగ్యులర్?గా ఫాలో అయిన చాలామందిలో మంచి ఫలితాలు కనిపించాయని సైకియాట్రిస్ట్?లు చెప్తున్నారు.

**ఇలా మొదలు...**

స్పర్శ, వాసన, చూపు, రుచి, వినికిడి... వీటి యాక్టివిటీల? మీద దృష్టి పెడితే బుర్రలోకి చొచ్చుకు వచ్చే ఆలోచనలను తప్పించొచ్చు. ఒత్తిడిని తగ్గించొచ్చు. బుద్ధిని మెరుగుపరుచుకోవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే మల్టి సెన్సరీ ఎంగేజ్?మెంట్? అనేది జీవితం వెనక పరుగులు పెడుతున్న వాళ్లని వర్తమానంలో నిలిచేలా చేస్తుంది. అలా ఉన్నారంటే... జరిగిపోయిన సంగతుల గురించి, జరగాల్సిన వాటి గురించి తెగ ఆలోచించి బుర్ర మీద ఒత్తిడి పెట్టాల్సిన అవసరం రాదు. ప్రశాంతత సొంతం అవుతుంది. మానసికంగా స్పష్టత ఉంటుంది. అటువంటి స్పష్టత, ప్రశాంతత ఇప్పుడున్న స్పీడ్ అండ్? స్ట్రెస్ కాలానికి చాలా అవసరం కదా!

**ఎన్నెన్నో లాభాలు...**

సెన్సరీ యాక్టివిటీల వల్ల బోలెడు లాభాలు ఉన్నాయి. స్ట్రెస్? లెవల్స్ తగ్గిపోయి, మైండ్ ప్రశాంతంగా ఉండటం కంటే కావాల్సింది ఏముంటుంది. మూడ్ బాగాలేదు అనేమాట దరిదాపులకు రాని జీవితం ఎంత బాగుంటుంది! మనసు తేలికగా, ఆహ్లాదకరంగా ఉండటం కంటే గొప్ప ఆస్తి ఏముంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే మొత్తంగా హెచ్చుతగ్గులు లేకుండా భావోద్వేగాలు కంట్రోల్?లో ఉంటాయి. మానసికంగానే కాకుండా శారీరకంగా పడే టెన్షన్?ల నుంచి కూడా ఉపశమనం కలుగుతుంది. స్పష్టత, ఏకాగ్రతలు మెరుగుపడతాయి. ఉదాహరణకి కలరింగ్ బుక్స్‌లో రంగులు నింపి చూడండి బుర్ర మీద దాడి చేసే ఆలోచనలు తగ్గిపోవడం మీకే తెలుస్తుంది.

**ఇబ్బందుల నుంచి బయటపడొచ్చు**

అయితే ఈ సెన్సరీ యాక్టివిటీల వల్ల కొన్ని తెలియని ఇబ్బందులు ఉంటాయి. అయితే ఆ ఇబ్బందుల గురించి అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కాకపోతే వాటి గురించి అవగాహన ఉండాలి. అప్పుడు ఇబ్బందులు దరిచేరకుండా చేసుకోవచ్చు. అవేంటంటే... ఎక్కువగా ఉత్తేజం కావడం. కొన్ని రకాల సెన్సరీ యాక్టివిటీల వల్ల ఎక్కువ భారంగా అనిపించడం. వీటినుంచి బయటపడేందుకు ఉత్తేజపరిచే యాక్టివిటీలకు బదులు ఓదార్పునిచ్చే యాక్టివిటీలు చేయాలి.

కొన్ని సందర్భాల్లో కొన్ని మెటీరియల్స్? అందుబాటులో ఉండవు. అది కూడా సమస్యగానే ఉంటుంది. అలాగని చేసేపనిని ఆపేయొద్దు. ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు దగ్గరలో ఉన్న సింపుల్? ఐటమ్స్?తో సెన్సరీ యాక్టివిటీలు? చేయొచ్చు. మరో పెద్ద అడ్డంకి పరధ్యానం. చేస్తున్న పని మీద కాకుండా ఇతర విషయాలపైకి మనసు మళ్లడం. వేరువేరు ఆలోచనలు రావడం.

అలాగే ఒక రోజు చేసి మరో రోజు ఆపేయడం వల్ల సెన్సరీ యాక్టివిటీల వల్ల కలిగే ప్రయోజనాలు అందవు. మానసిక, శారీరక ఆరోగ్యానికి మేలు చేసే చాలారకాల పను?ల్లో స్థిరంగా, నిలకడగా పనిచేసుకుంటూ వెళ్లడం చాలా ముఖ్యం. సెన్సరీ యాక్టివిటీలు చేసేందుకు స్పెషల్‌గా ఒక టైం పెట్టుకోవాలి. అలా చేయగలిగినప్పుడు అనవసరపు ఒత్తిడులు, కోపాలు, ఉద్వేగాల బారిన పడకుండా సాఫీగా జీవితాన్ని గడిపేయొచ్చు.

**జీవితంపై మార్పు**

సెన్సరీ యాక్టివిటీల వల్ల ఒత్తిడిని మేనేజ్? చేసే సామర్థ్యం పెరుగుతుంది. నేలమీద నిల్చొని ఆలోచించేందుకు, వర్తమానంలో జీవించేందుకు ఈ యాక్టివిటీలు చాలా సాయం చేస్తాయి. అలాగే క్రియేటివిటీ మెరుగుపడుతుంది. దాంతో రొటీన్?లో పడి కొట్టుకుపోకుండా జీవితంలో సరదాలను నింపుకోవచ్చు. సృజనాత్మకత, తర్కజ్ఞానం వంటివి పెరుగుతాయి.

**సెన్సరీ యాక్టివిటీల కోసం..**

ఫన్ లెర్నింగ్ టాయ్స్, పజిల్ బుక్స్, కలరింగ్ బుక్స్
యాక్టివిటీ స్ట్రెస్ బాల్స్ వంటి టెక్చర్డ్ ఆబ్జెక్ట్స్
లావా ల్యాంప్ లేదా వైబ్రెంట్ రంగులతో ఆర్ట్
ఎసెన్షియల్ ఆయిల్స్ లేదా సెంటెడ్ క్యాండిల్స్?తో అరోమాథెరపీ
బేకింగ్, పెట్ థెరపీ, ఆర్ట్ థెరపీ, మ్యూజిక్ థెరపీ, గార్డెనింగ్?, మసాజ్... వంటివి.

# ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!

వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియో పోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

**క్యాల్షియం**

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొక్కోలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

**విటమిన్ డీ**

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

**వ్యాయామాలు**

రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

**వీటికి దూరం**

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

**పరీక్షలు**

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.



# ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి డయాబెటిస్? సమస్య. చాలా మంది డయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్లు ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

**అధిక చక్కెర ఎంత హాని తెలుసా**

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

**ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు**

కార్బొహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

**ఫైబర్ లేకపోవడం**

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు దయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

**అనారోగ్య కొవ్వులు**

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 దయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

**అతిగా తినడం**

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 దయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

**భోజనం వేళలు పాటించకపోవడం**

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది.

మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు

**ఫాస్ట్ ఫుడ్స్**

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.



అధిక రక్తపోటుతో అధిక ముప్పు
పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే
చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు



# గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

**అధిక రక్తపోటు**

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

**ఆహారం**

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

**మద్యపానం**

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

**చలనం లేని జీవనం**

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

**పొగతాగడం**

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.

# సెట్స్ లో వాష్ రూమ్ కి వెళ్లడానికి ఇబ్బందే!

శాండల్వుడ్ లో గ్లామరస్ కథానాయికగా రాగిణి ద్వివేదికి మంచి ఫాలోయింగ్ ఉంది. పరిశ్రమ అగ్ర హీరోల సరసన నటించిన బ్యూటీ కెరీర్ రెండేళ్ల క్రితం వరకూ ఒక రేంజులో సాగింది. కానీ అనూహ్యంగా డ్రగ్స్ స్కాండల్‌లో జైలుకు వెళ్లడం వగైరా అంశాలతో రాగిణి ఖ్యాతి మసకబారింది. ప్రస్తుతం బెయిల్ బయట ఉంది. తదుపరి నటిగా కెరీర్ ని పట్టాలెక్కించే పనిలో ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా అమ్మడు ఇండస్ట్రీలో తనకెదురైన అనుభవాల గురించి చెప్పుకొచ్చింది.

సాధారణంగా నటీనటులకు సెట్స్ లో వ్యానిటీ వ్యాన్లు ఉంటాయి. అందులో రకరకాలున్నాయి. సాధరమైణ వ్యాన్లు...విలాసవంతమైనవి ఉన్నాయి. అద్భుతమైన ఇంటిని సైతం తలపించే వ్యాన్లు చాలా ఉన్నాయి. అవన్నీ నటులను బట్టి నిర్మాతలు సమకూర్చు తుంటారు. అయితే చాలా మంది నిర్మాతలు సెట్స్ లో కనీస అవసరాలు కూడా తీర్చడం లేదంది. బట్టలు మార్చుకోవడానికి, వాష్ రూమ్ కి వెళ్లడానికి కూడా సెట్స్ లో ఇబ్బంది పడాల్సి వస్తోందని అంది.

ఔట్ డోర్ షూటింగ్ అంటే ఇప్పుడంతా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. కానీ కొంత మంది నిర్మాతలు నిమ్మకు నిరెత్తనట్లు వ్యవరిస్తున్నారు. వ్యానిటీ వ్యాన్లు లేకపోతే బట్టలు కూడా బయటే మార్చుకోవాలి. చుట్టు పక్కల మగవారు ఎవరూ లేకపోతే ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఒకవేళ ఉంటే పరిస్థితి ఏంటి? అందుకోసమే వ్యానిటీ వ్యాన్లు తప్పని సరి చేసారు.

కానీ వాటిని సమకూర్చే నిర్మాతలు ఎంత మంది. చిన్న చిన్న నటీమణులంతా చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది. మాకు ఏసీలు అవసరం లేదు..చిన్నపాటి సౌకర్యాలు కల్పిస్తే చాలు%-% అని తెలిపింది. మరి ఈ వ్యాఖ్యలపై కన్నడ ఇండస్ట్రీ వర్గాలు ఎలా స్పందిస్తాయో చూడాలి.



## బీచ్‌లో పూజా భాలేకర్ లుక్స్ దవడ పడిపోయాయి



# మృణాల్ ఠాకూర్ మరీ ఇంత ఘాటుగానా?



సీతారామం సినిమా తో టాలీవుడ్ అందరికి సీతగా పరిచయం అయిన బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్. ఈ అమ్మడు సీరియల్స్ ద్వారా కెరియర్ స్టార్ట్ చేసి తరువాత హీరోయిన్ గా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇక సీతారామం సినిమాతో తెలుగు లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు నాని తో ఒక సినిమా కంప్లీట్ షూటింగ్ కంప్లీట్ చేసింది. పరశురామ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండకి జోడీ గా ఒక సినిమాకి ఒకే చెప్పింది. ఈ అమ్మడు సినిమాల లో కూడా ఇప్పటి వరకు ఎక్కువగా పద్దతైన పాత్రల్లోనే నటించింది. అయితే బయట మాత్రం అల్ట్రా మోడరన్ గా కనిపించడానికి ఇష్టపడుతూ ఉంటుంది. ఎక్కువగా గ్లామర్ షో చేస్తూనే ఆమె వస్త్రధారణ ఉంటుంది. నెట్ ఫ్లిక్స్ లో లస్ట్ స్టోరీస్ 2 మూవీ లో మృణాల్ ఠాకూర్ కూడా నటించింది. సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ తమన్నా విజయ్ వర్మ ఒక జోడీ గా నటించారు. వీరిద్దరి మధ్య ఘాటు ఇంటిమేట్ సన్నివేశాలు ఉన్నాయి. వీటి పై కొంతమంది నుంచి విమర్శలు కూడా వస్తూ ఉన్నాయి. అయితే లస్ట్ స్టోరీస్ 2 లో తమన్నా మాత్రమే కాకుండా మృణాల్ ఠాకూర్ కూడా ఇంటిమేట్ సన్నివేశాలు చేయడం విశేషం. తాజాగా ఈ మూవీ లో మృణాల్ ఇంటిమేట్ రొమాన్స్ సీన్ సోషల్ మీడియా లో వైరల్ గా మారుతోంది. ఘాటుగా కిస్సింగ్ సన్నివేశాల తో హీట్ పుట్టించడంతో పాటు ఇంటిమేట్ సన్నివేశాలతో మృణాల్ ఠాకూర్ ఆ వీడియో లో బీభత్సమైన పెర్ఫార్మెన్స్ చేసింది. ఈ వీడియో ఇప్పుడు ట్విట్టర్ లో చక్కర్లు కొడుతోంది. తమన్నాని మించిపోయి మృణాల్ రొమాంటిక్ సన్నివేశా లతో రెచ్చిపోయిందనే మాట ఈ వీడియో చూసిన తర్వాత నెటిజన్లు నుంచి కామెంట్స్ గా వస్తున్నాయి. అసలు ఈ స్థాయి లో రెచ్చిపోయి నటించాల్సిన అవసరం ఏముంది అంటూ కొంతమంది నెగిటివ్ గా పోస్టులు పెడుతున్నారు. ఏది ఏమైనా తమన్నా మృణాల్ ఠాకూర్ గ్లామర్ షో రొమాంటిక్ సన్నివేశాల కోసం అయిన లస్ట్ స్టోరీస్ 2ని చూసే ఆడియన్స్ కచ్చితంగా ఉంటారని చెప్పొచ్చు.

## ఆమ్నా షరీఫ్ మనోహరమైన భంగిమలు



# నాని హీరోయిన్.. ఒక్కసారిగా హీటెక్కించిందిగా!



నేచురల్ స్టార్ నాని పైసా సినిమా హీరోయిన్ గుర్తుందా? అదేనండీ సిద్ధికా శర్మ. ఆ మూవీలో అందం, అభినయంతో అలరించిన ముద్దుగుమ్మ.. అనుకున్నంత స్థాయిలో అవకాశాలు అందుకోలేకపోయింది. ఇప్పుడు తెలుగు సినిమాలకు దూరంగా ఉంది. ఉత్తరాఖండ్ కు చెందిన అమ్మడు.. మూవీల్లోకి రాకముందు మోడల్ గా రాణించింది.

మోడలింగ్ చేస్తున్న సమయంలో టాలీవుడ్ లో ఛాన్స్ దక్కించుకుంది. ఆల్ ది బెస్ట్ మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది.

జేడీ చక్రవర్తి, శ్రీకాంత్ లీడ్ రోల్స్ నటించిన ఆ సినిమా.. బాక్సాఫీస్ వద్ద ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది.

పైసా మూవీలో బాగా డబ్బున్న వ్యక్తి కుమార్తెగా కనిపించి తన యాక్టింగ్ తో మెప్పించింది. ఆ సమయంలో తన ఒరిజినల్ నేమ్ ను బయటపెట్టింది. సిద్ధిక బాగానే నటించినా.. సినిమా అనుకున్నట్లు హిట్ అవ్వలేదు. దీంతో ఒక్కసారిగా మాయమైంది అమ్మడు. సుమారు ఐదేళ్లపాటు ఎక్కడా కనిపించలేదు. ప్రేమ పరిచయం మూవీతో మళ్లీ రీఎంట్రీ ఇచ్చింది. కానీ ఆ సినిమా కూడా నిరాశపరిచింది. అలా ఒక్క హిట్ అందుకోకుండానే ఆమె టాలీవుడ్ కెరీర్ ముగించింది. అయితే తెలుగు సినిమాలకు దూరంగా ఉన్నా.. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటోంది అమ్మడు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటోంది. రకరకాల ఫోటో షూట్స్ పోస్ట్ చేస్తూ అలరిస్తుంటోంది. తన అందాలతో కుర్రకారు హృదయాలను దోచుకుంటూ ఉంటోంది. అలా తన ఫాలోవర్స్ ను పెంచుకుంటూ ఉంటోంది. గ్లామర్ డోస్ పెంచేసి ఫిదా చేస్తుంటోంది. తాజాగా సిద్ధికా శర్మ నయా పిక్స్ ను తన ఫ్యాన్స్ కోసం షేర్ చేసింది.

వైట్ ప్యాంట్ అండ్ బ్లూ కలర్ జాకెట్ వేసుకున్న అమ్మడు ఓ రేంజ్ లో ఉంది. హీట్ పుట్టించే అందాలతో ఒక్కసారిగా సెగలు పుట్టించింది. హెయిర్ లీవ్ చేసుకుని తన లుక్ తో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం అమ్మడు ఫోటో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. పిక్ అదిరిపోయిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. లైకుల వర్షం కురిపిస్తూ కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. సో బ్యూటిఫుల్ అంటూ కొనియాడుతున్నారు.